ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ
వైస్ చాన్స్‌లర్‌గా డాక్టర్ చంద్రశేఖర్



ఆమోదం తెలిపిన గవర్నర్

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ చాన్స్‌లర్‌గా కర్నూలు మెడికల్ కాలేజీకి చెందిన సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ పుల్లాల చంద్రశేఖర్ నియమితులయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిఫారసుతో వైస్ చాన్స్‌లర్‌గా పి.చంద్రశేఖర్‌ను ప్రభుత్వం నియమించింది. కర్నూలు జిల్లా కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అంచెలంచెలుగా వైస్ చాన్స్‌లర్ పదవిని అధిరోహించారు. రాయలసీమ ప్రాంతం నుంచి మొదటిసారిగా డాక్టర్ పి.చంద్రశేఖర్ ఈ పదవిలో నియమితులు కావడం విశేషం. చంద్రశేఖర్ ఎంబీబీఎస్‌ను 1977-83 ఎండీ జనరల్ మెడిసిన్, రెండు కర్నూలు మెడికల్ కాలేజీలో డీఎం కార్డియాలజీ వేలూరులో పూర్తి చేశారు. 1997 నుంచి 2003 వరకు కర్నూలు మెడికల్ కాలేజీలో కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1997-2003 వరకు పని చేశారు. 2003-2008 వరకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా 2008 నుంచి 2023 వరకు ప్రొఫెసర్‌గా పని చేశారు. 2017-2019 వరకు కర్నూలు కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా, 2019-2020 వరకు ప్రిన్సిపాల్‌గా పని చేసి అదనపు డీఎంఈ ప్రొఫెసర్ అండ్ హెచ్‌వోడీగా, 2023లో పదవి విరమణ పొందారు. 2024 మే 1న టీచింగ్ ఫ్యాకల్టీ కింద ప్రొఫెసర్‌గా చేరారు. 2025 ఏప్రిల్ 24న వైస్ చాన్స్‌లర్‌గా నియమితులయ్యారు.



గ్రామపాలనలో పంచాయతీరాజ్ కీలక పాత్ర

- కలెక్టర్ పి. రంజిత్‌భాషా
- ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
- ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం

7లో

కర్నూలులో రైల్వే డీజీఎం ఆకస్మిక పర్యటన

6లో



వెల్దుర్తిలో నిరుపయోగంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి యూనిట్

సుజలం.. విఫలం

జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి దాహం తీరడం లేదు. బిందెడు నీటి కోసం పడుతున్న అవస్థలు ఎన్నో. ఏళ్ల తరబడి ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో గత టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో ఎనిమిది మండలాలను ఎంపిక చేసి.. 211 గ్రామాలకు ఫిల్టర్ చేసిన స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలని రూ.14.25 కోట్లు ఖర్చు చేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు చేర్చారే తప్ప.. ప్రాణ జలం అందించే పథకాన్ని అటకెక్కించారు. రెండు మండలాల్లో అరకొరగా పని చేస్తున్నా.. మిగిలిన ఆరు మండలాల్లో ఈ పథకం వల్ల ప్రజల దాహం తీరడం లేదు. దీని కోసం ఖర్చు చేసిన రూ.కోట్ల ప్రజాధనం నిరర్థకంగా మారింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది కావస్తున్నా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాల నిర్వహణపై దృష్టి సారించలేదనే విమర్శ వినిపిస్తోంది.

- ఉమ్మడి జిల్లాలో 8 మండలాల్లో 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' యూనిట్లు
- వైసీపీ హయాంలో నిర్లక్ష్యం
- అలంకారప్రాయంగా తాగునీటి పథకాలు
- రూ.14.25 కోట్లు నీటిపాలు
- కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే రూ.5లకే స్వచ్ఛ జలాలు

కర్నూలు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలోని కోడుమూరు, వెల్దుర్తి, కృష్ణగిరి, కౌతాళం, నందవరం, తుగ్గలి, నందికొట్కూరు, కొలిమిగుండల్ల మండలాల్లో 2018లో నాటి టీడీపీ టీడీపీ ప్రభుత్వం ఫ్లోరైడ్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు పడుతున్న 211 గ్రామాల్లో 3.50 లక్షల జనాభాకు శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీరు అందించే కార్యక్రమానికి నాంది పలికింది. ఒక మండలాన్ని ఒక క్లస్టర్‌గా ఎంపిక చేసి ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద ఒక్కో క్లస్టర్‌కు రూ.3.06 కోట్లు మంజూరు చేసింది. భూగర్భ జలాలు పుష్కలంగా మండల కేంద్రం ప్రాంతంలో గంటకు 10 వేల లీటర్ల నీటిని ఫిల్టర్ మదర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. నీటిని శుద్ధి (ఫిల్టర్) చేసే యంత్ర సామగ్రి ఏర్పాటు చేశారు. ఆ క్లస్టర్ పరిధిలో ప్రతి పల్లెలో జనాభాకు అనుగుణంగా తాగునీరు అందించేందుకు వీలుగా 'రిమోట్ డిస్పెన్సింగ్ యూనిట్స్ (ఆర్‌డీయూ) ఏర్పాటు చేశారు. మదర్ ప్లాంట్ నుంచి ఆర్‌డీయూలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసేందుకు ఒక్కో క్లస్టర్‌కు నాలుగు ట్రాక్టర్లు, నీటి ట్యాంకులు కొనుగోలు చేశారు. ఈ లెక్కన ఒక్కో క్లస్టర్‌కు రూ.1.25 కోట్ల నుంచి రూ.2.50 కోట్లు చొప్పున రూ.14.25 కోట్లు ఖర్చు చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుధ్య విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్మాణ పనులు పూర్తి చేశారు. రూ.కోట్లు ప్రజాధనం ఖర్చు చేసిన తాగునీటి ప్లాంట్లు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. ట్రాక్టర్లు, ట్యాంకర్లు వినియోగం లేక తుప్పు పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మిగతా 6వ పేజీలో

వైసీపీ హయాంలో అటకెక్కించారు

ఎన్టీఆర్ సుజల స్రవంతి ఆర్‌డీయూ ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన ట్యాంకులో ఫిల్టర్ నీటిని నింపుతారు. నీళ్ల కావాల్సిన వాళ్లు రూ.5 కాయిన్ వేస్తే 20 లీటర్లు ఫిల్టర్ నీరు బిందెలో పడేలా టెక్నాలజీ అనుసంధానం చేశారు. దశాబ్దాలుగా వెంటాడుతున్న ఫ్లోరైడ్ కష్టాలు తీరుతాయని ప్రజలు ఆశిస్తే.. 2019 మేలో వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఫ్లోరైడ్ పీడిత ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని వైఎస్ఆర్ సుజల స్రవంతి పథకంగా పేరు మార్చేరే తప్ప నిర్వహణను గాలికొదిలేశారు. కరెంట్ బిల్లులు కూడా కట్టలేని దుస్థితికి తీసుకొచ్చి అటకెక్కించారు. వీటి నిర్వహణ కాంట్రాక్టర్లకు వైసీపీ హయాంలో సకాలంలో నిర్వహణ బిల్లులు కూడా చెల్లించకపోవడంతో చేతులెత్తేశారు. కౌతాళం, నందవరం, కొలిమిగుండ్ల మండలాల్లో మాత్రం కొన్ని గ్రామాలకు ఫిల్టర్ నీటిని అందిస్తున్నామని ఇంజనీర్లు పేర్కొంటున్నారు



కోడుమూరులో చెత్తా చెదారం మధ్య నిరుపయోగంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి రూరల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ (ఆర్‌డీయూ)



కలెక్టరేట్ వద్ద నిర్మానుష్యం

భానుడి ఉగ్రరూపం

- పాణ్యంలో అత్యధికంగా 43.91 డిగ్రీల నమోదు
- మంత్రాలయంలో 43.59 డిగ్రీలు
- ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు

కర్నూలు అగ్రికల్చర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలిస్తే ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వాతావరణ విపత్తుల శాఖ అధికారులు రోజురోజుకు ఎండలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలని వారు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నంద్యాల పాణ్యంలో 43.91డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ సంస్థ వెల్లడించింది. రుద్రవరంలో 43.48, దొర్నిపాడులో 43.10, బండిఆత్మకూరులో 43.09, గోస్పాడులో 42.83, నంద్యాలలో 42.79, మహానందిలో 42.74, ఆళ్లగడ్డలో 42.36 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. కర్నూలు జిల్లాలో మంత్రాలయంలో 43.59, కర్నూలు నగరంలో 43.00, కోడుమూరులో 42.79, కౌతాళంలో 42.50, కోసిగిలో 42.00, ఆస్పరిలో 41.53, వెల్దుర్తిలో 41.49, ఓర్వకల్లులో 41.29, సి.బెళగల్‌లో 41.29, కల్లూరులో 41.24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ సంస్థ వెల్లడించింది.

మంత్రిగారి బంధువు..!



నంద్యాల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): 'అధికారం మనదే.. మనల్ని ఎవరు అడ్డుకునేది..' అన్నట్టుగా సాగుతోంది నంద్యాలలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల తీరు. ఓ వైపు రాష్ట్రాన్ని ప్రగతిపథం వైపు నడిపించేందుకు చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే క్షేత్రస్థాయిలో మాత్రం అధికార టీడీపీకి, ప్రజాప్రతినిధులకు చెడ్డపేరు తెస్తున్నారు. వీరిలో ముఖ్యంగా నంద్యాల జిల్లాలో ఓ మంత్రి సమీప బంధువు(మండల ఇన్‌చార్జి) ఆగడాలు, అధికారదర్పం రోజురోజుకూ పెరుగుతోంది. మంత్రి కావడంతో సాధారణంగా ఆయన రాష్ట్ర కార్యాలయం, సచివాలయం, ఢిల్లీ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఓ కీలక శాఖకు మంత్రిగా బాధ్యతలు చక్కబెడుతున్న మంత్రి నిత్యం రాష్ట్రస్థాయిలో సమీక్షలు, అభివృద్ధి, తన శాఖకు చెందిన పనులపై బిజీగా ఉన్నారు. ఆ బిజీ వ్యవహారమే ఇప్పుడు మంత్రిగారి బంధువుకు అందివచ్చిన అవకాశమైంది. 'మంత్రి మా బంధువే.. నేను చెప్పినట్లు విను...' అంటూ తనదైన శైలిలో బరితెగించడం పలు విమర్శలకు తావిస్తోంది. చిన్నా,పెద్ద అనే తేడా లేకుండా వ్యాపారులైనా.. ఉద్యోగులైనా ఆదాయం పొందే ఏ వర్గాల వారైనా సరే అడిగినంత ఇవ్వాల్సిందే. చెప్పింది చేయాల్సిందే. లేకుంటే ఆ వర్గాలను భయభ్రాంతులకు గురిచేసి వారిని తమదారికి తెచ్చుకుంటారు. గనుల వ్యాపారులు, బియ్యం మాఫియాల నుంచి రూ.కోట్లలో బెదిరింపు ధోరణిలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సమాచారం. ఒక్కమాటలో చెప్పాలంటే సదరు మంత్రి బంధువు ఆగడాలను తట్టుకోలేక వ్యాపారాలు చేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి. ఏది ఏమైనా నంద్యాల జిల్లాలో ఓ నాయకుడి అవినీతి దందా ఇటు మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు తెస్తోంది.





ఆయన తీరే వేరు..!

నంద్యాల జిల్లాలోని ఓ మంత్రి సమీప బంధువైన నాయకుడి (మండల ఇన్‌చార్జి) అవినీతి దందాపై జిల్లా వ్యాప్తంగా విమర్శలు గుప్పుమంటున్నాయి. బియ్యం మాఫియా నుంచి గనుల వ్యాపారుల వరకు సదరు నాయకుడి దందా అధికమైంది. సదరు నాయకుడు సైతం తమ సమీప బంధువుతో పాటు మరికొందరిని అనుచరులుగా పెట్టుకుని అక్రమ వసూళ్లకు తెరలేపారు. ఇందులో వైసీపీ నాయకులను కూడా పెట్టుకుని దందాకు పాల్పడుతున్నాడు. మంత్రి బంధువు అని చెప్పుకుంటూ గనుల వ్యాపారులను బెదిరిస్తున్నారు. పలు ఫిర్యాదుల నేపథ్యంలో మంత్రి హెచ్చరించినా ఆ అధికార పార్టీ నాయకుడు తన పంథాను మార్చుకోలేదు. మొత్తంగా అధికారం వచ్చింది కదా..? మంత్రి కూడా తమ బంధువే కదా...? ఏమి చేసుకుంటారో చేసుకోండి అనేలా ఆ నేత తీరు మారింది.

అడిగినంత ఇస్తేనే..
లేకుంటే కరెంట్ కట్..!

నంద్యాల జిల్లాలోని ఆ ప్రాంతాల్లో నాపరాళ్ల గనులు ఎక్కువగా ఉంటాయి. ఏళ్ల తరబడి చాలా మంది వ్యాపారాలు సాగిస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రిగారి బంధువు, టీడీపీ నాయకుడి కన్ను వీటిపై పడింది. ఈ నేపథ్యంలో ఆయా మండలాల్లోని కొందరు గనులకు సంబంధించిన వ్యాపారులపై తమ అనుచర వర్గాన్ని పురమాయించి రూ.లక్షల్లో డిమాండ్ చేశారు. 'అడిగినంతా ఇస్తావా..? లేకుంటే నీ గనులకు విద్యుత్ సరఫరా ఆపేయమంటావా..' అని బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం. మొత్తంగా సదరు నాయకుడి దందాతో గనుల వ్యాపారులు సైతం అల్లాడిపోతున్నారు. సదరు నేత వ్యవహారంతో టీడీపీ కేడర్‌కు ముప్పు కలిగే అవకాశం ఎంతైనా ఉంది.

- మంత్రి సమీప బంధువు కావడంతో బెదిరింపులు
- మైనింగ్‌లో ఆయన మాటే శాసనం
- బిజీ షెడ్యూల్‌లో మంత్రి...
- లోకల్‌గా 'బంధుత్వం' పేరుతో దర్బార్
- ఆ నేత తీరుతో పార్టీకి, ప్రభుత్వానికి నష్టమే!
- నంద్యాల జిల్లాలో ఓ టీడీపీ నాయకుడి దందా పర్వం

మంత్రి బంధువుపై ఆరోపణల్లో కొన్ని..



- మంత్రి నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలోని గనుల వ్యాపారులు జోరుగా సాగుతుంటాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఉండే సుమారు 15 మంది గనుల యజమానులను వివిధ రూపాల్లో తమ అనుచరులతో బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారని బాధిత వర్గాల సమాచారం. ఒక్కొక్కరి నుంచి రూ.10 లక్షల నుంచి 15 లక్షలు డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీంతో ఆయా యజమానులు సదరు నాయకుడు, అనుచరులపై పలుమార్లు మంత్రికి కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.
- ఆ ప్రాంతంలో పవర్ గ్రిడ్ సంస్థ నేతృత్వంలో ఓ కంపెనీ సిమెంట్ కంపెనీ దగ్గర నుంచి మరోకచోటకు టవర్స్ లైన్స్ పనులు చేస్తుండగా.. సదరు నాయకుడు (తమ పరిధి కాకపోయినా) అనుచరుడిని పంపించి కంపెనీ వారిని బెదిరించి పనులు ఆపించి సుమారు రూ.12 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. ఇది తెలుసుకున్న మరో స్థానిక లీడర్ సైతం స్థానిక రైతులను వెంట బెట్టుకుని మరోమారు సదరు కంపెనీ వారిని బెదిరించారు. 'మాకు కూడా డబ్బులివ్వాలిందే'నని బెదిరించారని సమాచారం. దీంతో చేసేదేమీ లేక సదరు కంపెనీ రూ.10 లక్షలు ఇచ్చుకున్నట్లు తెలిసింది. కంపెనీ స్థానిక నాయకుడికి మాముళ్లు ముట్టచెప్పినట్లు సమాచారం.
- ఇతర జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తమ పరిధిలోని ఓ గనిని లీజుకు తీసుకున్నాడు. విషయం తెనుకున్న నేత తెలిసిన సదరు నాయకుడు సదరు గని పనులను ఆపించి సదరు యజమాని నుంచి కూడా సుమారు రూ.12 లక్షలు వసులు చేశారని తెలిసింది.
- ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు తరలించే పాలిషింగ్ స్లాబ్స్ లారీలను చెక్‌పోస్టుల్లో పట్టుకోకుండా వైసీపీకి చెందిన ఓ వ్యక్తిని పెట్టుకుని మరీ సదరు నాయకుడి సమీప బంధువు ద్వారా కథ నడిపిస్తున్నారు. రోజుకు 20 లారీలు వరకు రెండు మార్గాల నుంచి తాడిపత్రి, గుంతకల్లు మీదుగా అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఒక్కో లారీ నుంచి రూ.7 వేలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

గడ్డుకాలంలో మామిడి

పెనుగాలులకు రాలిపడిన మామిడి కాయలు



- తెగుళ్ల బెడదతో గణనీయంగా తగ్గిన దిగుబడులు
- పెనుగాలుల ప్రభావంతో మరింత నష్టం
- ఉద్యానశాఖ ద్వారా తోడ్పాటు కరువు
- ఆందోళనలో రైతులు

ఆత్మకూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మామిడి పంట చేతికి వచ్చేదాకా గండమే. తెగుళ్ల, ప్రకృతి విపత్తులు ఎప్పుడైనా దాడి చేయవచ్చు. చేతికి వచ్చిన కాపు చెల్లా చెదరు కావచ్చు. ఈ ఏడాది మామిడి రైతులకు అలాంటి కష్టమే దాపురించింది ఎంతో కష్టపడి మామిడి తోటలను కంటి రెప్పలా కాపాడుకుంటే, పంట చేతికొచ్చే సమయంలో తెగుళ్ల బెడదతో పాటు ప్రకృతి విపత్తులు మామిడి రైతులకు శాపంగా మారుతున్నాయి. వాస్తవానికి గత కొన్నేళ్లుగా మామిడి దిగుబడులు క్షీణిస్తూ వస్తున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులే దీనికి కారణం. సకాలంలో మామిడి పూత రావడం లేదు. కొంతమేర పూత వచ్చినప్పటికీ పగటివేళల్లో అధిక ఉష్ణోగ్రతల వల్ల పూత ఎండుదశకు చేరుకుని దిగుబడి తగ్గిపోయింది. దీనికితోడు తెనే మంచు పురుగు పూతపై ప్రభావం చూపడం వల్ల పూతదశలోనే పంట దెబ్బతిన్నది. ఒకవేళ పూత దశ నుంచి పంటను కాపాడినప్పటికీ కాయలను కూడా తేనె మంచు పురుగు ఆశించడం వల్ల దిగుబడులు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. దీంతో కేవలం పెద్ద మామిడి చెట్లు మినహాయిస్తే.. చిన్నచిన్న చెట్లకు మామిడి కాయలు కాయని పరిస్థితి నెలకొంది. ఈ తరహా ఇబ్బందులతో ఈ ఏడాది కనీసం పెట్టుబడులు, కూలీల ఖర్చులు కూడా సమకూరడం లేదని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి ప్రస్తుత వేసవిలో సాయంత్రవేళల్లో బలమైన పెనుగాలులతో పాటు అకాల వర్షాల వల్ల ఉన్న కొద్దిపాటి కాయలు కూడా నేల రాలిపోతూ మరింత నష్టాలకు గురవుతున్నట్లు బాధిత రైతులు వాపోతున్నారు.

ఆత్మకూరు డివిజన్‌లో 370 ఎకరాల్లో వరకు మామిడి సాగు

ఆత్మకూరు డివిజన్ పరిధిలో గత కొన్నేళ్లుగా మామిడి తోటలను రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. ఇందులో భాగంగా వెలుగోడు మండలంలో 220 ఎకరాలు, ఆత్మకూరులో 60 ఎకరాలు, కొత్తపల్లిలో 75 ఎకరాలు, పాములపాడులో 15 ఎకరాల చొప్పున మొత్తం 370 ఎకరాల్లో రైతులు మామిడి తోటలను సాగు చేశారు. ఆయా తోటల్లో ప్రధానంగా బేనిషా, అమృతం, అరటిబేనిస, రెడ్‌పసంత్, మల్గోవా, ఆచారి, నీలాలు, తోతపూరి చట్నీకాయల జాతుల చెట్లను పెంచుతున్నారు. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలతో పాటు తెనె మంచు పురుగు ఉధృతి కారణంగా అనేక జాతుల చెట్లకు ఆశించిన స్థాయిలో దిగుబడులు రానట్లు రైతులు పేర్కొంటున్నారు. దీనికితోడు వడగాలులు, పెను గాలుల తీవ్రత వల్ల ఉన్న కాయలు కూడా దెబ్బతిని రాలిపోతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ ఏడాడి మామిడి పంటల దుస్థితిపై ప్రభుత్వం స్పందించాలని మామిడి రైతులు కోరుతున్నారు. అయితే మామిడి కాయలు రాలి జరిగిన నష్టానికి ఎలాంటి పరిహారం వర్తించదని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం బలమైన గాలుల తీవ్రత వల్ల పంటలో 33శాతం చెట్లు విరిగినప్పుడే పంటనష్టం వరిస్తుందని అంటున్నారు. దీంతో మామిడి రైతులు కుదేలవుతున్నారు. అకాల వర్షాలు, పెనుగాలుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం కంటితుడుపు చర్యలు కూడా లేకపోవడంతో మామిడి రైతులకు గడ్డు పరిస్థితులు తప్పడం లేదు.



రాలిపడిన మామిడి కాయలు



పెనుగాలులకు విరిగిపడిన మామిడి చెట్టు

పెనుగాలుల ధాటికి తీవ్రంగా నష్టపోయా



ఈ ఏడాది ఏప్రిల్ నెలలో సంభవించిన పెనుగాలులు, అకాల వర్షాల ధాటికి తీవ్రంగా నష్టపోయాం. ఏప్రిల్ నెలలోనే నాలుగైదు సందర్భాల్లో గాలుల బీభత్సం వల్ల మామిడి కాయలు నేల రాలిపోవడంతో పాటు భారీ వృక్షాలు సైతం విరిగిపోవడంతో తీవ్రంగా నష్టం వాటిల్లింది. ఏడాదంతా కష్టపడి మామిడి తోటలను కంటికి రెప్పలా కాపాడుకుంటే పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి విపత్తులు చోటుచేసుకోవడంతో పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

- మొహబతుల్లా, మామిడి రైతు, ఆత్మకూరు

సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



ఆత్మకూరు ప్రాంతంలో సంభవించిన పెనుగాలుల తీవ్రత వల్ల మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అయితే నిబంధనల ప్రకారం పెనుగాలుల ధాటికి పంటలో 33శాతం మామిడి చెట్లు నేలకూలి నష్టాన్ని మిగిల్చినప్పుడు మాత్రమే ప్రభుత్వం పరిహారం మంజూరు చేస్తోంది. ఈ విషయాలను ఇప్పటికే బాధిత రైతులకు తెలియజేశాము. అదేవిధంగా తేనె మంచు పురుగు ఉధృతి తీవ్రంగా ఉండటం వల్ల తొలి నుంచే రైతులకు మామిడి తోట సస్యరక్షణలపై అవగాహన కల్పిస్తూ వచ్చాము.

- చందన, ఉద్యానశాఖ అధికారి, ఆత్మకూరు

దిగుబడులపై తేనె మంచు పురుగు ప్రభావం



పంట పూత, పిందె దశలో ఉన్నప్పుడు తేనె మంచు పురుగు ఉధృతి వల్ల పూత రాలిపోవడంతో పాటు పిందె దశలో కాయలు కూడా దెబ్బతింటున్నాయి. నాలుగైదేళ్లుగా ఈ పురుగు ఉధృతి తీవ్రంగా ఉండటం వల్ల దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీంతో సస్యరక్షణకు అధికంగా పెట్టుబడులు కావాల్సి వస్తోంది. అయితే ఎలాగోలా పంటను కాపాడుకుంటే చివరికి పెనుగాలులు, అకాల వర్షాల ధాటికి మామిడి కాయలు రాలి తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మామిడి రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలి.

- లాలు, మామిడి రైతు, ఆత్మకూరు

కర్నూలులో రైల్వే డీజీఎం ఆకస్మిక పర్యటన

- రైల్వే వర్క్‌షాప్ పనుల పరిశీలన



కర్నూలు రైల్వేస్టేషన్‌లో పర్యటిస్తున్న జనరల్ మేనేజర్

కర్నూలు రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ జనరల్ మేనేజర్(డీజీఎం) అరుణ్‌కుమార్ జైన్ గురువారం కర్నూలులో ఆకస్మికంగా పర్యటించారు. ఉదయం సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరి ఆయన మధ్యాహ్నం 12:30 గంటలకు కర్నూలు సిటీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ప్రత్యేక వాహనంలో బయలుదేరి జోగుళాంబ-పంచలింగాల మధ్య నిర్మిస్తున్న కోచ్‌మిడ్‌లైఫ్ రిహాబిలిటేషన్ రైల్వే వర్క్‌షాపునకు చేరుకుని నూతన లైన్ అనుసంధానానికి సంబంధించిన నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్త లైన్, వర్క్‌షాప్ నిర్మాణ పనుల పురోగతిపై రైల్వే అధికారులతో సమీక్షించారు. వర్క్‌షాప్ నిర్మాణ పనులకు 2013-14 సంవత్సరంలో ప్రాథమికంగా రూ.283 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడిన తర్వాత దానిని రూ.562 కోట్లకు పెంచినట్లు రైల్వే అధికారులు జీఎంకు వివరించారు. ఈ వర్క్‌షాప్ పూర్తి అయితే నెలకు దాదాపు 50 కోచ్‌లను మరమ్మత్తు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు వివరించారు. మొదట దశలో నాన్-ఏసీ కోచ్‌ల మరమ్మతు పనులను చేపట్టే పని పూర్తవుతుందన్నారు. తర్వాత ఏసీ కోచ్‌ల నిర్వహణ పనులు చేపట్టడానికి వర్క్‌షాప్‌ను పెంచుతారని జీఎంకు సంబంధించిన అధికారులు కులంకుశంగా వివరించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

వర్క్‌షాప్ పరిశీలన అనంతరం కర్నూలు సిటీ రైల్వేస్టేషన్‌కు చేరుకుని స్టేషన్‌లో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను డీజీఎం పరిశీలించారు. ప్రధానంగా ప్రయాణికుల సౌకర్యాలు, వసతులు, సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని తనిఖీ చేశారు. కర్నూలు సిటీ రైల్వేస్టేషన్‌లో రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. అందుబాటులో ఉన్న ఓపెన్ జిమ్ ఆటస్థలం వంటి వాటిపై సమీక్షించారు. రైల్వే ఉద్యోగ కుటుంబ సభ్యుల కోసం రైల్వే శాఖ అందించిన ఆధునిక క్రీడా పరికరాలను ఉపయోగించుకోవాలని అరుణ్ కుమార్‌జైన్ సూచించారు. అనంతరం మధ్యాహ్నం 2గంటలకు తిరిగి ప్రత్యేక రైల్లో సికింద్రాబాద్‌కు వెళ్లారు. ఆయన వెంట రైల్వే డీఆర్‌ఎం లోకేష్ విష్ణోయ్, డివిజనల్ రైల్వే సీనియర్ అధికారులు, కర్నూలు సిటీ రైల్వేమేనేజర్ శేషఫణి తదితరులు ఉన్నారు.

సుజలం.. విఫలం



తుగ్గలి మండలం ఉప్పర్లపల్లెలో నిరుపయోగంగా ఉన్న సుజల స్రవంతి యూనిట్.. తుప్పు పడుతున్న ట్యాంకర్లు

(5వ పేజీ తరువాయి)

తుగ్గలి మండలం ఉప్పర్లపల్లెలో ఎన్టీఆర్ సుజల స్రవంతి మదర్ ప్లాంట్, 14 గ్రామాల్లో 26 రిమోట్ డిస్పెన్సింగ్ యూనిట్స్ (ఆర్‌డీయూ) ఏర్పాటు చేశారు. మదర్ ప్లాంట్ నుంచి ఆర్‌డీయూలకు నీటిని సరఫరా చేసేందుకు నాలుగు ట్రాక్టర్లు, ట్యాంకులు కొనుగోలు చేశారు. ఒక్కో ట్రాక్టరు, ట్యాంకర్‌కు రూ.6.50 లక్షలకు పైగానే ఖర్చు చేశారు. మొత్తం యూనిట్‌కు రూ.1.24 కోట్లు వెచ్చించారు. నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా మారడంతో ట్రాక్టర్ల టైర్లు పనికిరాకుండా పోయాయి. ట్యాంకర్లు తుప్పు పడుతున్నాయి. కరెంట్ బిల్లులే రూ.24 లక్షలు బకాయి చెల్లించాల్సి ఉంది. ఈ ప్లాంట్ వినియోగంలోకి తీసుకురావాలంటే కరెంట్ బిల్లులుతో పాటు మరమ్మతులకు రూ.36 లక్షలు అవసరమని ప్రతిపాదనలు పంపారు. తుగ్గలి నీటి పథకం ఒక్కటే కాదు.. అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉంది. కోడుమూరు పట్టణంలో ఆర్‌డీయూలు చెత్త కేంద్రాలుగా మారాయి.

దృష్టి సారిస్తే శుద్ధ జలం

మహోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాల నిర్వహణపై సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందే అవకాశం ఉంది. ప్రస్తుతం పలు గ్రామాల్లో ప్రైవేటు ఆర్‌ఓ ప్లాంట్ యజమానులు రూ.10-12లకు 20 లీటర్ల నీటిని ఇంటింటికి సరఫరా చేస్తుండడంతో రిమోట్ డిస్పెన్సింగ్ యూనిట్స్ (ఆర్‌డీయూ)కు వచ్చేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి నిర్వహణ బాధ్యతను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించి, 20-25 లీటర్ల క్యాన్‌కు రూ.8 ధర నిర్ణయించడంతో పాటు ఇంటింటికి సరఫరా చేయాలి. లేదంటే.. ప్రభుత్వమే విద్యుత్ బిల్లులు, నిర్వహణ ఖర్చులు, నిర్వహణ సిబ్బందిని నియమించి నెలనెల గౌరవ వేతనాలు చెల్లించి ప్రజలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని, అప్పుడే లక్ష్యం సఫలం అవుతుంది. లేదంటే.. సు'జలం'.. నిష్ఫలమే అవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

పంచాయతీలకు అప్పగించాం

ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 8 మండలాల్లో ఫ్లోరైడ్ ప్రభావిత 211 గ్రామాలకు శుద్ధి చేసిన తాగునీరు అందించాలని ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద మదర్ ఫిల్టర్ యూనిట్లు, గ్రామాల్లో రిమోట్ డిస్పెన్సింగ్ యూనిట్లు ఏర్పాటు చేశాం. వీటి కోసం రూ.14.25 కోట్లు ఖర్చు చేశాం. నిర్వహణ బాధ్యతను స్థానిక గ్రామ పంచాయతీలకు అప్పగించాం. ప్రస్తుతం నిర్వహణ లేక నిరుపయోగంగా ఉన్న మాట నిజమే. రెండు మూడు మాత్రమే పని చేస్తున్నాయి. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

- నాగేశ్వరరావు, ఎస్ఈ (ఎఫ్ఏసీ), గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం, కర్నూలు

సామాజిక చైతన్య రూపంగా పార్వతయ్య పద్యం

సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ శంకరశర్మ, పత్తి ఓబులయ్య

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పద్యంతో కవి పార్వతయ్య సామాజిక చైతన్యం కల్పిస్తున్నారని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్ అన్నారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలోని సాహిత్య వేదిక సమావేశ హాలులో కర్నూలుకు చెందిన కవి డి. పార్వతయ్య రాసిన 'బొమ్మల గాథలు' పద్యకావ్యం పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ బి. శంకరశర్మ, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, పలువురు కవులు, కళాకారుల మధ్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో ముఖ్యవక్తగా పాల్గొన్న కెంగార మోహన్ మాట్లాడుతూ సామాజిక చైతన్యానికి పద్యాన్ని కూడా ఆయుధంగా చేసుకోవచ్చని కవి పార్వతయ్య తన పుస్తకం ద్వారా నిరూపించారని చెప్పారు. బసవేశ్వరుడు, పోతులూరు వీరబ్రహ్మం, వేమన, ఈనాటి ఆధునిక తరంలో గుర్రం జాషువా పద్యాన్ని సామాజిక చైతన్యానికి వాడుకున్నారని, ఆ ఒరవడి నేడు కొందరు ఆధునిక కవులు కొనసాగిస్తున్నారని అన్నారు. అందులో పార్వతయ్య ఒకరని ప్రశంసించారు. పుస్తక సమీక్షకుడు, గజల్ గాయకుడు మహమ్మద్ మియా మాట్లాడుతూ ఈ పద్యకావ్యంలో దేవభక్తి, సామాజిక సమస్యలు, ఉద్యమాలు, అమరవీరుల పోరాట గాథలు, వర్తమాన నేతలు, కళాకారులు కనిపిస్తారని అన్నారు. పద్యాల్లో పార్వతయ్య మానవీయ కోణాన్ని ఆవిష్కరించారని అన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన పత్తి ఓబులయ్య మాట్లాడుతూ కవి పార్వతయ్య భవిష్యత్తులో మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు టీజీవీ కళాక్షేత్రం పక్షాన రూ.5వేలు చెక్కును అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బి. శంకరశర్మ పార్వతయ్య రచనలు యువతరానికి మార్గదర్శకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి నగర ప్రతినిధులు విజయులు తనగల, వెంకటేశ్వర్లు, ఎంపీ బసవరాజు, విరసం నాయకుడు నాగేశ్వరాచారి, ఎపీ ఎస్పీ డీఎస్పీ మహబూ బ్ బాషా, రాయలసీమ ప్రచురణలు సంస్థ గౌరవ సంపాదకుడు మారుతి పౌరోహితం పాల్గొన్నారు.

కన్నుల పండువగా తిమ్మగురుడు రథోత్సవం

ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు ... రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అశేష భక్త జనుల మధ్య తిమ్మగురుడు స్వామి రథోత్సవం

గూడూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తిమ్మగురుడు స్వామి సంపూర్ణ రథోత్సవం అశేష భక్త జనుల మధ్య కన్నుల పండువగా సాగింది. గురువారం గూడూరు పట్టణంలోని తిమ్మగురుడు స్వామి రథోత్సవంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని పూజలు చేశారు. ఈ రథోత్సవ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్రం నుండి కూడా వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కె రామాంజనేయులు, టీడీపీ నాయకులు రేమట వెంకటేష్, కౌన్సిలర్ రేమట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిణయానికి శుభవేళ

వివాహాలకు మంచి ముహూర్తాలు



నంద్యాల కల్చరల్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ సంవత్సరం చైత్రమాస శభవేళ... జిల్లాలో పలు జంటలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యే శుభ ముహూర్తాలుకు ఆసన్నమైంది. చైత్రం నుంచి జ్యేష్ఠమాసం వరకూ మూడు నెలల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈనెల 30వ తేదీ బుధవారం అక్షయ తృతీయ రావడంతో వేల సంఖ్యలో పెళ్లిళ్ల జరుగనున్నాయి. జూన్ 10 నుంచి జూలై 8 వరకు గురుమౌఢ్యమి కావడం, జూన్ 27 నుంచి ఆషాఢమాసం ప్రారంభం కావడంతో ఆనెల రోజులు ముహూర్తాలు లేవని పండితులు చెబుతున్నారు. దీంతో జూన్ 10వ తేదీలోగా వివాహాలు చేసేందుకు హిందూ కుటుంబాలు సిద్ధమయ్యాయి. జ్యేష్ఠమాసం(జూన్) 3,4,5,6,7,8 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. మౌఢ్యమి నెల రోజులు, ఆషాఢమాసంలో మరో నెలరోజులు బ్రేక్ ఇచ్చిన తర్వాత తిరిగి శ్రావణ మాసంలో జూలై 26 నుంచి వివాహాలు ప్రారంభమవుతాయని నంద్యాలకు చెందిన పురోహితుడు రాచమడుగు మురళీకృష్ణ తెలిపారు. వైశాఖ మాసంలో (మే)1,7,8,9,11,17,18,28 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి. ఇదిలా ఉండగా వివాహాల నిమిత్తం ఇప్పటికే ఫంక్షన్‌హాళ్లు, కల్యాణమండపాలు బుక్ అయ్యాయి. కేటరింగ్, బ్యూటిషియన్స్, లైటింగ్, డెకరేషన్, బాజాభజంత్రీలు, ట్రావెల్స్, పురోహితులకు, గోల్డ్ షాపులు, ఈవెంట్ నడిపేవారికి డిమాండ్ ఏర్పడింది.

మంచి ముహూర్తాలున్నాయి



అన్ని నక్షత్రాల వారికి ఈనెల 30న మంచి ముహూర్తాలు ఉన్నాయి. 30న మరింతమంచి ముహూర్తం. ఎందుకంటే అక్షయ తృతీయ కలిసింది. దాదాపు 16 మంది ముహూర్తాలు రానున్న నేపథ్యంలో ఉన్నాయి. జూన్ 10 నుంచి మౌఢ్యమి ఆ తరువాత ఆషాడం కావడంతో దాదాపు రెండు నెలలపాట పెళ్లిళ్లకు బ్రేక్ పడనుంది.

-రాచమడుగు మురళీకృష్ణ శర్మ, పురోహితుడు

మార్కెట్ కమిటీల్లో పాలకవర్గాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

కర్నూలు అగ్రికల్చర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు గత నెలలో ప్రభుత్వం చైర్మన్లను ప్రకటించింది. ఇందులో భాగంగా చైర్మన్లతో పాటు డైరెక్టర్లను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపాల్సిందిగా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయసునీత, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఎమ్మిగనూరు, పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీలకు డైరెక్టర్లుగా చైర్మన్లు సూచించిన వారితో ఏడీఎం నారాయణమూర్తి జాబితాలను తయారు చేసి మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు పంపారు.

ఉపాధి కూలీలకు ప్రమాద బీమా

- ఉమ్మడి జిల్లాలో 5 లక్షల కుటుంబాలకు లబ్ధి

కర్నూలు అగ్రికల్చర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న రైతులు, కూలీలందరికీ తక్షణమే ప్రమాద బీమా చేయించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న వారందరికీ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన పథకాల కింద ఈ లబ్ధి కలగనుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 5 లక్షల మంది రైతులు, కూలీలకు ఉపాధి హామీ పథకం కింద పని చేసే వారందరికీ ఈ బీమా పథకం వర్తించేందుకు నీటి యాజమాన్య సంస్థ యంత్రాంగం చర్యలు చేపట్టనుంది. మే నెల 1వ తేదీ నాటికి ఈ మేరకు పని చేసే కూలీల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం ఈ రెండు జిల్లాల నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఆదేశించింది. జూన్‌లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేసి ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన పథకం కింద రూ.450ల ప్రీమియం చెల్లిస్తే పలు ప్రమాదాలకు బీమా లభిస్తుంది.

సారా తయారీ, విక్రయాలు మానాలి

- ఉపాధి పథకం, బ్యాంకు రుణాలతో ఆర్థికంగా ఎదగాలి
- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సారా తయారీ, విక్రయాలు నేరమని, వాటిని మానుకొని ప్రభుత్వం కల్పించే ఉపాధి హామీ పథకం, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సూచించారు. గురువారం మండల పరిధిలోని జీవరాల్‌మాన్ తండాలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ సారా రహితంగా గిరిజన గ్రామాలు తయారు కావాలని అన్నారు. తమ పరిధిలో ఉన్న గిరిజన భూమి తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ హేమ్లా నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజురావు, టీడీపీ నాయకులు సోమ్లా నాయక్, బీటీ గోవిందు, న్యాయవాదులు దామోదరాచారి, రవికుమార్ పాల్గొన్నారు.

సబ్ జైలు, బాలసదన్‌ను సందర్శించిన న్యాయాధికారి

పత్తికొండ పర్యటనకు వచ్చిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బాలసదన్ వసతి గృహాన్ని, సబ్‌జైలును సందర్శించి రికార్డులు పరిశీలించారు. అక్కడ వసతులపై ఆరా తీశారు.

గౌడ సత్రం నిర్వహణపై ఈవోకు ఫిర్యాదు

శ్రీశైలం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలోని గౌడసత్రం నిర్వహణ లోపాల గురించి గురువారం ఆర్య గౌడ ఈడిగ అసోసియేషన్ సభ్యులు దేవస్థానం ఏఈవో ఎం. శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. స్థానిక గౌడ సత్రం 2025 జనవరి 9న నూతన కమిటీ ఆధ్వర్యంలో సత్రం నిర్వహణ జరుగుతోందని తెలిపారు. అయితే కొంతమంది వ్యక్తులు, గౌడేతరులు సత్ర నిర్వహణ లావాదేవీలలో కలుగచేసుకుంటూ సత్రాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని ఈవోకు వినతి పత్రం అందజేశారు.

జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా సురేంద్ర

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా కర్నూలుకు చెందిన గుడిపల్లి సురేంద్ర నియమితులయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాంబరులో కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా నియామక పత్రాన్ని సురేంద్ర అందుకున్నారు. అనంతరం సురేంద్ర జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



కలెక్టర్‌కు మొక్క ఇస్తున్న సురేంద్ర

ఘాట్ రోడ్డులో బస్సు ప్రమాదం

- 20 మంది కర్ణాటక భక్తులకు గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం.. కర్నూలుకు తరలింపు



ప్రమాదానికి గురైన టూరిస్టు బస్సు

సున్నిపెంట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం-దోర్నాల ఘాట్ రూట్‌లో టూరిస్టు బస్సు ప్రమాదానికి గురైయింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. వివరాలివీ.. 40 మంది భక్తులు కర్ణాటక రాష్ట్రం సిరిగుప్ప గ్రామం నుంచి తీర్థయాత్ర చేస్తూ బుధవారం శ్రీశైలం వస్తున్నారు. చిన్నార్లు గిరిజన గ్రామం వద్ద టూరిస్టు బస్ బ్రేకులు ఫెయిల్ కావడంతో పాటు బస్సు ముందున్న రెండు చక్రాలు బస్సు నుంచి విడిపోయాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సు లోయలో పడకుండా కొండను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో 20 మంది భక్తులు గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో సున్నిపెంట ప్రాజెక్టు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదని..

- విశ్రాంత ఉద్యోగి ఆత్మహత్య

కర్నూలు క్రైం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకటాద్రి నగర్‌కు చెందిన రాజగోపాల్ రెడ్డి (67) అనే రిటైర్డు ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయనకు భార్య, ఇద్దరు కూతుళ్ల సంతానం. వీరు వెంకటాద్రినగర్‌లోని ఓ అపార్టుమెంటులో నివాసం ఉంటున్నాడు. ఈయన మొదట ఏపీ స్టేట్ కోఆపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్‌లో డ్రైవర్‌గా పని చేస్తూ తర్వాత డిప్యుటేషన్‌పైన ఏపీఎస్ సీఆర్‌ఏసీ డీడబ్ల్యూఎంఏలో డ్రైవర్‌గా చేరారు. 2015లో రిటైర్డు అయ్యాడు. అప్పటి నుంచి ఇప్పటి దాకా ఆయనకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు శాలరీ బకాయిలు రాలేదు. ఎన్నిసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో చిన్న కూతురుకు పెళ్లి ఎలా చేయాలని మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో గురువారం ఓ వెల్డింగ్స్ దుకాణం వద్ద ఉరి వేసుకుని కనిపించాడు. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. భార్య మణికుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు.

విద్యుత్ ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధం



కాలిపోతున్న మొక్కజొన్న పంట

పాణ్యం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పాణ్యం గోరుకల్లు రస్తాలో గురువారం విద్యుదాఘాతంతో ఆరెకరాల మొక్కజొన్న పంట దగ్ధమైంది. ఐదెకరాలలో మూడు ఎకరాలు అగ్నికి ఆహుతైనట్లు పాణ్యం గ్రామానికి చెందిన రైతు లింగమయ్య తెలిపారు. లింగాల సుబ్రహ్మణ్యంకు చెందిన రెండెకరాల పంట, గుడిపాటి మద్దిలేటికి చెందిన ఎకరా మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైంది. సమాచారం తెలిసిన వెంటనే నంద్యాల అగ్నిమాపక సిబ్బంది పంట చేనులోకి వెళ్లడానికి కంచెలు, గెట్లు అడ్డుగా ఉండడంతో కొంత జాప్యం ఏర్పడి నష్టం తీవ్రత పెరిగినట్లు బాధితులు తెలిపారు. ఎకరాకు రూ. 15 వేలు కౌలుతో రూ. 45 వేలు పెట్టుబడి పెట్టి మొక్కజొన్న పంట సాగుచేశామని చెప్పారు. బోరు వద్ద విద్యుదాఘాతంతో ప్రమాదం జరిగినట్లు రైతులు తెలిపారు. అగ్నిమాపక వాహనం పంటచేనులోకి వెళ్లలేకపోవడంతో ఇనుప తీగెల కంచెను తొలగించి చేను పక్కకు వెళ్లి మంటలను ఆర్పివేసినట్లు అగ్నిమాపక సిబ్బంది ఇస్మాయిల్ తెలిపారు.

గ్రామపాలనలో పంచాయతీరాజ్ కీలక పాత్ర

- కలెక్టర్ రంజిత్ బాషా
- ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనంలో జడ్పీ డిప్యూటి సీఈఓ వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన 32వ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థకు, 1947 స్వాతంత్ర్యం వచ్చినతరువాత ఉన్న పరిస్థితి చాలా వ్యత్యాసం ఉందన్నారు. 73వ సవరణకు ముందుకు స్థిరమైన ప్రామాణిక యంత్రాంగం ఉండేది కాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్లు లేవని, మహిళలకు ప్రాతినిధ్యం ఉండేదికాదన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని సంఘ్వీ, బల్వంత్‌రాయ్ మెహతా తదితర కమిటీలు దేశంలో ఉన్న అత్యున్నత మేధావులు సంస్థలు అధ్యయనం చేసిన తరువాత 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 11వ షెడ్యూల్లో 243 ఆర్టికల్ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను రూపొందిస్తూ చట్టం చేశారన్నారు. ఆ చట్టాన్ని రాజ్యసభ,లోక్‌సభతో పాటు అన్ని అసెంబ్లీలో కూడ ఆమోదం చేసిన తరువాత 1993 ఏప్రిల్ 24న అమలులోకి రావడం జరిగిందన్నారు. జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేశామన్నారు. జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణంలో భాగంగా రూ.80 కోట్లతో 119 కి.మి. రోడ్ల నిర్మాణాన్ని కేవలం 3 నెలల్లో పూర్తి చేశామన్నారు. అనంతరం ఉత్తమ పనితీరు కనబరచిన పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు, పీఆర్ కర్నూలు ఈఈ, ఎంపిడీఓలు, ఈఓఆర్‌డీలు, పంచాయితీ కార్యదర్శులు జిల్లా పరిషత్, జిల్లా పంచాయితీ కార్యాలయం సిబ్బందికి కలెక్టర్ మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వి.రామచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీఎల్‌పీఓ టి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రఘునాథ్, కర్నూలు ఎంపీడీవో



నాగేశ్వరరావు, ఎస్ఈ ఆర్‌డబ్ల్యూఎస్



టి.లక్ష్మి, డీఎల్‌పీవో, కర్నూలు డివిజన్



హెచ్‌సీఈ మద్దన్న, పీఆర్ ఈఈ



అల్లాబకాష్, చిప్పగిరి ఎంపీడీవో



ఎ.శివనాగప్రసాద్, గూడూరు ఎంపీడీవో



వరలక్ష్మి, హాలహర్వి ఎంపీడీవో



ప్రశంసాపత్రం అందుకుంటున్న పీఆర్ ఎస్ఈ వి.రామచంద్రారెడ్డి



సుహాసినమ్మ, వెల్దుర్తి ఎంపీడీవో



ఆర్‌వీ కృష్ణారెడ్డి, ఏవో, కోడుమూరు



పుల్లయ్య, ఏవో జిల్లా పరిషత్



శ్రీనివాసులు, వీడీవో, జిల్లా పరిషత్



సిద్దారెడ్డి, సీనియర్ అసిస్టెంట్, జడ్పీ



ఆర్‌బీవీ కృష్ణారావు, జిల్లా పరిషత్



ప్రభావతి, ఈవోఆర్డీ, మంత్రాలయం



పి.రవికిషోర్, ఈవోఆర్డీ, వెల్దుర్తి

మెడికో ఆత్మహత్యాయత్నం





మెడికోను పరిశీలిస్తున్న డీఎస్పీ బాబుప్రసాద్, వైద్యులు, హన్షిక దూకిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సీఐ చంద్రబాబు

- కర్నూలు విశ్వభారతి మెడికల్ కళాశాలలో ఘటన
- ఇంటర్నల్ పరీక్షలు బాగా రాయలేదని మనస్తాపం
- విద్యార్థిని పరిస్థితి విషమం

గూడూరు/కర్నూలు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గూడూరు మండలం పెంచికలపాడు సమీపంలో ఉన్న విశ్వభారతి మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంబీబీఎస్ చదువున్న మెడికో అంకె హన్షిక(19) గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కళాశాలలో ఇంటర్నల్ పరీక్షలు బాగా రాయలేదని మనస్థాపానికి గురైన విద్యార్థిని కళాశాల మూడో అంతస్తు నుంచి దూకేసింది. అనంతపురం జిల్లా ఆత్మకూరుకు చెందిన అంకె శ్రీనివాసులు, అనిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వారిలో హన్షిక మొదటి సంతానం. నీట్‌లో ర్యాంక్ సాధించి కేటగిరి-ఏ కింద వైద్య విద్య (ఎంబీబీఎస్) సీటు సాధించింది. నగర శివారులోని విశ్వభారతి మెడికల్ కాలేజీలో సీటు రావడంతో డిసెంబరులో కళాశాలలో చేరింది. కళాశాల యాజమాన్యం ప్రతి రెండు నెలలకు ఒకసారి ఇంటర్నల్ పరీక్షలు నిర్వహిస్తుంది. మొదటి ఇంటర్నల్ పరీక్షలు బాగా రాసి పాస్ అయింది. రెండు రోజుల క్రితం నిర్వహించిన రెండో ఇంటర్నల్ పరీక్షలు బాగా రాయలేదని మానసికంగా మదనపడుతూ తోటి విద్యార్థులతో బాధపడేది. గురువారం తన మిత్రులతో ఇదే విషయంపై బాదపడితే వారు ధైర్యం చెప్పారు. మధ్యాహ్నం తల్లిదండ్రులతో మాట్లాడిన అనంతరం హన్షిక కళాశాల మూడో అంతస్తు పైకెక్కి దూకేసింది. తలకు గాయాలు కాగా, భుజం ఎముకలు, వెన్నెముకలు బాగా దెబ్బతిన్నాయి. ఊపిరితిత్తుల్లో రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమంగా మారింది. మెడికో హన్షిక పై అంతస్తు నుంచి దూకినప్పుడు ఓ విద్యార్థిని చూసిందని పోలీసులు తెలిపారు. అదే కాలేజీలో పీజీ చదువుతున్న జూనియర్ డాక్టర్లు హన్షికను స్కూటీపై ఎక్కించుకొని ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, కర్నూలు తాలుకా సర్కిల్ సీఐ చంద్రబాబు, ఎస్.నాగులాపురం ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సమాచారం తెలియగానే విద్యార్థిని తల్లిదండ్రులు ఆసుపత్రికి చేరుకుని విలపించారు. కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ చంద్రబాబు తెలిపారు.

రెండిళ్లలో చోరీ

నందికొట్కూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఒకే రోజు రెండు ఇళ్లలో దొంగతనం జరిగింది. మంగళవారం రాత్రి పట్టణంలోని సుబ్బారావు పేటకు చెందిన తిరుపాలయ్య, అల్లూరు రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ఆఫీసు ఎదురుగా బీజేపీ నాయకుడు గూడూరు రవికుమార్‌రెడ్డి ఇంటి తాళం పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతానికి పాల్పడ్డారు. వివరాలివీ.. రవికుమార్ బంధువుల వివాహ పత్రికలను పంపిణీ చేసేందుకు తెలంగాణకు వెళ్లగా ఆయన సతీమణి ఒక్కరు కావడంతో ఇంటికి తాళం వేసి తన సోదరి ఇంటికి వెళ్లారు. ఉదయం ఇంటికి వచ్చి చూస్తే తాళం పగిలి ఉందని, ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో రూ.38 వేలు నగదు, 250 గ్రాముల వెండి, 4 గ్రాముల బంగారు అపహరణకు గురైనట్లు తెలిపారు. అలాగే సుబ్బారావు పేటలో బాలాజీ మెడికల్ స్టోర్ యజమాని తిరుపాలయ్య బెంగళూరులో తమ బంధువుల ఫంక్షన్‌కు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగిలి ఉండడాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలుగు తులాల బంగారం అపహరణకు గురైనట్లు తెలిపారు. ఘటనా స్థలాలను పరిశీలించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదును తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



తిరుపాలయ్య ఇంట్లో బీరువానుంచి దొంగలు పడేసిన దుస్తులు



బీజేపీ నాయకుడి ఇంట్లో ఇలా..

మిర్చి రైతుకు నష్టాలు

- భారీగా పడిపోయిన ధరలు



ట్రాక్టరులో ఎండు మిర్చిని విక్రయిస్తున్న రైతు

మిడుతూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): వేలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన మిర్చి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. మిడుతూరు మండలంలో జలకనూరు, తలముడిపి, రోళ్లపాడు, ఖాజీపేట, సుంకేసుల, మిడుతూరు, చింతలపల్లి తదితర గ్రామాల్లో రైతులు ఖరీఫ్‌లో1550 ఎకరాల్లో మిరప తోటలు సాగు చేశారు. ఈ ఏడాది మంచి దిగుబడి వస్తుందని భావించినా.. తెగుళ్ల బారిన పడి దిగుబడి అంతంత మాత్రంగానే వచ్చింది. ఎకరం మిరప సాగుకు రూ. లక్షకుపైగా ఖర్చు వచ్చింది. పంట దిగుబడిని మార్కెట్‌కు తీసుకువెళ్తే.. క్వింటం రూ. 11వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. ఎర్రమిర్చికి గిట్టుబాటు ధరలు లేవని రైతులు కోల్డు స్టోరేజ్‌లకు తరలిస్తున్నారు. గతేడాది గరిష్ఠంగా రూ.20వేలు ధర పలికిన ఎండు మిర్చి, ప్రస్తుతం రూ.11 వేలు కూడ దాటడం లేదు. కొందరు రైతులు ఎండు మిర్చిని ట్రాక్టర్‌లో, ఆటోలలో వేసుకుని గ్రామాలకు తిరిగి రోడ్డుపైన విక్రయిస్తున్నారు. ప్రభుత్వం మిర్చికి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఊరూరు తిరిగి అమ్ముకుంటున్నా



రెండు ఎకరాల పొలంలో అప్పు చేసి పంటను సాగు చేశాను. ఆశించిన దిగుబడి రాక.. గిట్టుబాటు ధరలేక నష్టాలు మిగిలాయి. కొనేవారు లేక చేసిన అప్పులు తీర్చేందుకు ట్రాక్టరు బాడుగకు తీసుకుని ఊరూరు తిరిగి ఎండు మిరపకాయలు అమ్ముతున్నా. - రాజన్న, రైతు, జలకనూరు

పాక్‌పై యుద్ధం ప్రకటించాలి

- హిందూ పరిరక్షణ వేదిక నేతల డిమాండ్
- కర్నూలులో వీహెచ్‌పీ, అనుబంధ సంస్థల భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ పరిరక్షణ వేదిక నాయకులు, కార్యకర్తలు

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదులకు ఊతమిస్తున్న పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించాలని హిందూ పరిరక్షణ వేదిక నాయకులు డిమాండ్ చేశారు. కశ్మీర్‌లోని పెహల్గావ్‌లో హిందువులపై జరిగిన నరమేధాన్ని తీవ్రంగా నిరసిస్తూ వీహెచ్‌పీ, అనుబంధ సంఘాలు హిందూ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో భారీ నిరసన శాంతి ర్యాలీ నిర్వహించారు. నగరంలోని జడ్పీ కార్యాలయం ఎదుట మహాత్ముడి విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి, ఉగ్రవాదులకు బలి అయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మహాత్ముడి విగ్రహం ఎదుట నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పెహల్గావ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడి హృదయ విదారకంగా ఉందని, ఉగ్రమూకలు ఆధార్ కార్డులు వెతికి, కల్మా చదవమని, చదవని వారిని దారుణంగా తుపాకులతో కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ఈ నరమేధం వెనుక అనేక కుట్ర కోణాలు ఉన్నాయని, ఇది రాబోయే రోజుల్లో అమర్‌నాథ్ యాత్రకు వచ్చే యాత్రికులను భయపడేలా చేయడమేనన్నారు. కశ్మీర్‌లో పెట్టుబడులు ఆపడం, పర్యాటకులను రాకుండా అడ్డుకోవడం, హిందూ భూములకు, ఆస్తులకు భద్రత లేదనే భావన కల్పించేందుకే పాక్‌మూకలు ఈ దాడులకు తెగబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాశ్, వీహెచ్‌పీ రాష్ట్ర నాయకుడు టి. ప్రతాపరెడ్డి, జిల్లా అధ్యక్షుడు టీసీ మద్దిలేటి, జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, ఆర్ఎస్ఎస్ నాయకుడు రామకృష్ణ, బీజేపీ నాయకులు రంగస్వామి, కాశీ విశ్వనాథ్, ఏబీవీపీ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఎం. నాగఫణిశాస్త్రి, ఆవస్ సత్యనారాయణ, కల్లె చంద్రశేఖర్ శర్మ, రాజేశ్ శర్మ, మహిళా విభాగాల ప్రతినిధులు వరలక్ష్మి, దేవకీదేవిలతోపాటూ వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నగర పాలక మేనేజర్‌కు అదనపు బాధ్యతలు

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ మేనేజర్ ఎన్.చిన్నరాముడికి కమిషనర్ రవీంద్రబాబు అదనపు బాధ్యతలు కేటాయించారు. నగర పాలక ప్రజాసంబంధాల అధికారి కేఎల్ఎన్.రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం పొదిలి కమిషనర్‌గా బదిలీ చేసిన నేపథ్యంలో ఆయన నిర్వర్తించిన బాధ్యతలను కమిషనర్ మేనేజర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వృద్ధులకు అన్నదానం

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్, కోల్స్ అకర్మాన్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువారం రైల్వే స్టేషన్ కూడలిలో నిరాశ్రయుల భవనంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రవికుమార్, రెవరెండ్ ఎన్.కే.యం.జాస్వా, ప్రసాదరావు, పుష్పరాజ్, మధు, కిరణ్, ప్రవీణ్ తదితరు పాల్గొన్నారు.

దళిత వాడల అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): నగర పాలక పరిధిలో దళిత వాడల అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదని ఐద్వారా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ అన్నారు. ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో గురువారం 18వ వార్డు జోహరాపురం దళితవాడ తప్పెటగేరిలో పర్యటించారు. అలివేలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం దళిత కాలనీలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు అరుణమ్మ, కోశాధికారి సుజాతమ్మ, శ్యామలమ్మ, మాలన్‌బీ, కమ్రున్ పాల్గొన్నారు.

యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ల తనిఖీ

కర్నూలు క్రైం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై జిల్లా పోలీసులు గురువారం ఆయా కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్లు విధులు నిర్వహిస్తున్నామని, 11,825 మందిని జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కళాశాలలు, విద్యాసంస్థల వద్ద పోలీసులు కౌన్సెలింగ్ చేశారు.

తైక్వాండో క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా నుంచి తైక్వాండో రాష్ట్ర స్థాయి బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్ జి.షబ్బీర్ హుశేన్‌ను కలెక్టర్ రంజిత్ బాషా అభినందించారు. క్రీడాకారులతో తైక్వాండో కోచ్ షబ్బీర్ హుశేన్ కలెక్టర్‌ను తన చాంబరులో కలిశారు. ఈ నెల 2, 3 తేదీల్లో గుంటూరు జిల్లా తెనాలి వైశ్యవ్యామ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 5వ ఏపీ స్టేట్ క్యాడెట్ అండ్ జూనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. ఇందులో బాలికల విభాగంలో బి.లేఖ్య, శ్రీచందన 168 క్యాటగిరిలో బంగారు పతకం సాధించారు. జూనియర్ కేటగిరిలో అండర్ 49 విభాగంలో డి.సుగంధిని బంగారు పతకం సాధించింది. అలాగే బాలుర విభాగంలో ఎస్‌జీ ఇర్ఫాన్ అహ్మద్ అండర్ 59 విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఈ ముగ్గురు మే నెలలో ఉత్తరఖాండ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని కోచ్ షబ్బీర్ హుశేన్ తెలిపారు. ఎస్‌జీ షేక్‌గోరే మహ్మద్ అద్‌నాన్, కౌస్తుబ్‌లకు బ్లాక్ బెల్టు సర్టిఫికెట్లు కలెక్టర్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో భూతిరావు, క్రీడాకారుల తల్లిదండ్రులు ఉన్నారు.

నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

సి. బెళగల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ సీడ్సు దుకాణం యజమానులను హెచ్చరించారు. గురువారం సీడ్సు దుకాణాలను తనిఖీ చేశారు.

పనులను ఉపయోగించుకోవాలి

సి. బెళగల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనులను ఉపయోగించుకోవాలని ఎంపీడీవో రాణెమ్మ, ఎంపీవో రామన్నకు సూచించారు. గురువారం మండల కేంద్రం, ఇనగండ్ల, పోలకల్లు, కంబందహాల్ గ్రామాలలో ఉపాధి పనులను తనిఖీ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్‌ల దగ్గర మురుగునీరు నిలువకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు ఆదేశించారు.

ఉగ్రదాడి పిరికిపంద చర్య

నల్లబ్యాడ్జీలతో నిరసన

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్ ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పహల్గాంలో ఉగ్రమూకలు జరిపిన దాడి పిరికిపింద చర్యని, దానిని నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. గురువారం స్థానిక గౌరీగోపాల్ ఆసుపత్రి ఎదుట ధర్నా చౌక్‌లో జనసేన ప్రతినిధులు మౌనదీక్ష చేపట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తోళ్ల మంజునాథ్, పవన్‌కుమార్, బజారి, సుధాకర్, నవీన్‌రెడ్డి, బోయ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు న్యూసిటీ: కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండించాలని ముస్లిం పర్సనల్‌లా బోర్డు కన్వీనర్ జాకీర్ మౌలానా అన్నారు. గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడి హేయమైన చర్యగా అభివర్ణించాలన్నారు. మానవతా దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరు దీనిని ఖండించాలన్నారు. సమావేశంలో కో కన్వీనర్లు మజీద్ మౌలానా, ఎస్ఎండి.షరీఫ్ పాల్గొన్నారు.

కర్నూలు అర్బన్: పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య అని జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజాహుస్సేన్, ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్‌సీ బజారన్న, నాయకులు లాజరస్ మాట్లాడారు. ఉగ్రదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద చర్యను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందని తెలిపారు. పటిష్ట భద్రత ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరిగాయన్నారు.

కర్నూలు రూరల్: జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రవాద దాడి పిరికిపంద చర్య అని సేవ్ వక్ఫ్ సేవ్ కాన్‌స్టుషన్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సయ్యద్ జాకీర్ అహమ్మద్ రషీద్, మరియు ఎంఏ హమీద్, అబ్దుల్ అజీజ్‌ఖాన్ గురువారం తెలిపారు. ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి అందులో 26మంది పర్యటకులను బలితీసుకున్నారని ఈఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదులను త్వరిగతిన పట్టుకుని కఠినంగా శిక్షించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొవ్వొత్తులతో కన్నీటి నివాళి

కర్నూలు న్యూసిటీ: కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ సీపీఎం పార్టీ జిల్లా కమిటి ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య జంక్షన్‌లో గురువారం సాయంత్రం కొవ్వొతులతో నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాముడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పీఎస్ రాధాకృష్ణ, ఎండీ ఆనంద్‌బాబు మాట్లాడుతూ ఉగ్రదాడిలో 28 మంది మరణించడం బాధాకరమన్నారు. ప్రజల ప్రాణాలు రక్షించడానికి దేశంయొక్క భద్రతను పటిష్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంజిబాబు, జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్, నరసింహ, నగేష్, గురు శేఖర్, మహిళా నాయకులు సావిత్రి, విద్యార్థిసంఘం నాయకులు రంగప్ప, సాయి ఉదయ్, సీపీఎం నాయకులు సీహెచ్ సాయిబాబా, సుదాకరప్ప, ప్రభాకర్ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న జనసేన ప్రతినిధులు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు


కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న పంచాయతీరాజ్ సిబ్బంది


సీపీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

● కాశ్మీర్‌లో పహల్‌గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ బాదితుల ఆత్మకు శాంతి చేకూరాలని పంచాయతీరాజ్ ఎస్ఈ వి.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది గురువారం సాయంత్రం కొవ్వొతులతో ర్యాలీ నిర్వహించారు.

కర్నూలు అర్బన్: ప్రపంచ శాంతి వర్థిలాలని రిజిస్ట్రార్ బోయ విజయకుమార్ నాయుడు అన్నారు. గురువారం రాయలసీమ యూనివర్సీటీలో ఎస్ఎఫ్ఐ వర్సిటీ కార్యదర్శి రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఉగ్రదాడిని నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు రాజు, సాగర్, అమర్, శివ, దివాకర్, నవీన్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంగీత, సాహిత్య రంగాలకు ప్రాధాన్యం

- టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): టీడీపీ హయాంలో సాహిత్య, సంగీత, నాటక రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని టీజీవీ కళక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అన్నారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వజ్రోత్సవ సాంస్కృతిక వారోత్సవాలలో ఐదోరోజు గురువారం 'సినీ సంగీత విభావరి', 'కళాకారులకు సత్కారాలు' నిర్వహించారు. చంద్రబాబు చిత్రపటానికి కళాకారులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన నగరపాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చంద్రబాబు నాయుడుపై రాసిన 'పుడతారు మహానుభావులు ఎందరో' అనే గీతాన్ని ఆలపించారు. అనంతరం కళారత్న పురస్కార గ్రహీత పత్తి ఓబులయ్య మాట్లాడుతూ కర్నూలు నగరంలో చంద్రబాబు జన్మదిన వజ్రోత్సవ సాంస్కృతిక వారోత్సవాలు వారం రోజుల పాటూ కన్నుల పండువగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లలిత కళాసమితి పూర్వ అధ్యక్షుడు పి. దస్తగిరి, కళాక్షేత్రం సభ్యులు రాజారత్నం, ఎస్ఎండీ ఇనాయతుల్లా, యాగంటీశ్వరయ్య, సంగా ఆంజనేయులు, శ్రీనివాస రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం ఎర్రమ పాండురంగయ్య, ఎస్‌డీవీ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి: సినీ సంగీత విభావరి ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకుంది. గజల్ గాయకుడు మహమ్మద్ మియా, ప్రముఖ గాయని సుధారాణిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గాయకులు ఇబ్రహీం, హబీబ్, శ్రీనివాసులు, ఆర్‌కే ప్రసాద్, బాల వెంకటేశ్వర్లు, ఖాజావలి, సుజాత తదితరులు ఎంపిక చేసిన పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.


మహమ్మద్ మియాను సత్కరిస్తున్న కళాక్షేత్రం అధక్షుడు పత్తి ఓబులయ్య, కళాక్షేత్రం కళాకారులు

'గజల్ మియా'కు సత్కారం

ప్రముఖ గజల్ గాయకుడు, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం మహమ్మద్ మియాను టీజీవీ కళాక్షేత్రంలో గురువారం రాత్రి ఘనంగా సత్కరించారు. గాయకుడిగా, సంగీత కళాకారునిగా, నటుడిగా, ఉపాధ్యాయుడిగా ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ టీజీవీ కళాక్షేత్రం పక్షాన ఈ సత్కరం ఏర్పాటు చేశారు. కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహమ్మద్ మియాకు పూలదండలు వేసి, శాలువలు కప్పి, జ్ఞాపిక ప్రదానం చేస్తూ కళాకారులు అభినందించారు. ప్రతిభ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ అరుణాచలం రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, కళాకారులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

నేడు నృత్య విభావరి: టీజీవీ కళాక్షేత్రంలో శుక్రవారం ఆరో రోజు కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి, జానపద నృత్య విభావరి ఉంటుంది. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు.

విద్యార్థిని అభినందనలు


విద్యార్థిని అభినందిస్తున్న గౌరు దంపతులు

కల్లూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య కే4కు చెందిన గీతిక అనే విద్యార్థి 597 మార్కులు సాధించడంతో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి అభినందించారు. గురువారం శ్రీచైతన్య విద్యాసంస్థల రీజినల్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరు దంపతులకు పూలబోకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్‌యాదవ్, ప్రిన్సిపాల్ ముంతాజ్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ప్రక్రియను చేపట్టాలి

కర్నూలు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): బేడ బుడగ సంఘం కులాల డీఎస్సీ అభ్యర్థులను డీఎస్సీ నోటిఫికేషన్ ఆన్‌లైన్ ప్రక్రియలో నమోదు అయ్యేలా చేపట్టాలని డీఈవో శామ్యూల్ పాల్‌ను బేడ బుడగ జంఘం రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో తమ కులానికి చెందిన వారు 15 మంది బీఎడ్, టెట్, డైట్ పూర్తి అయిన అభ్యర్థులు ఉన్నారనీ అన్నారు. వారికి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. అలాగే మే 1న బుడగ జంగాల ఎస్ఎస్‌సీ విద్యార్థులకు బహుమతులు ప్రధాన కార్యక్రమంలో చోటు కల్పించాలని కోరారు.

పుట్టపర్తి సత్యసాయిబాబాకు పూజలు

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): భగవాన్ పుట్టపర్తి సత్యసాయిబాబా 14వ ఆరాధన కార్యక్రమాలను నగరంలోని నెహ్రూనగర్‌లోగల సత్యసాయి మందిరంలో గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం బాబా వారికి విశేష పుష్పాలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం స్థానిక వీధుల్లో సత్యసాయి చిత్ర పటంతో నగర సంకీర్తనలు నిర్వహించారు. బాబా భక్తులు పాల్గొని సామూహిక వేద పఠనం, భజన, లక్షార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా కన్వీనర్ మాకా అశోక్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు డి. సాయికృష్ణారెడ్డి, పూర్వ అధ్యక్షుడు సాయిబాబా, పట్టాభిరామయ్య, సూర్యనారాయణ, రామ్మోహన్ పాల్గొన్నారు.

తాగునీటి పథకాల పరిశీలన

సి. బెళగల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగాల. తిమ్మనదొడ్డి, గుండ్రేవుల గ్రామం పక్కన ఉన్న తుంగభద్రనదిలో నీటిని గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనెనాయక్ పరిశీలించారు. ఏఈ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని నదిలో వచ్చే నీటిని ఓవర్ హెడ్ ట్యాంక్‌లకు ఫిల్టర్ చేసి వదలాలని ఆయా గ్రామాల సర్పంచులకు సూచించారు.

సోమయాజులపల్లెలో అమ్మవారి విగ్రహ పతిష్ఠ

ఓర్వకల్లు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమయాజులపల్లె గ్రామ సమీపాన సుంకులా పరమేశ్వరి ఆలయంలో సుంకులమ్మ విగ్రహాన్ని, బోడ్రాయిని గురువారం ప్రతిష్ఠించారు. అర్చకులు మోహన్ శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి ఉమామహేశ్వరమ్మ సుంకులా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోఆర్‌డీ సుబ్బరాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మికాంతరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, గ్రామ నాయకులు ఆకుల మహేష్, కాకి మహేంద్ర, రామమద్దిలేటి, నాగ మల్లేష్, సంజీవ, వైసీపీ నాయకులు మదన వెంకటరెడ్డి, రంగనాథగౌడు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.


అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

రైతుబజార్లలో తనిఖీలు

కర్నూలు అగ్రికల్చర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రైతు బజార్లలో గురువారం సివిల్ సప్లయ్ అధికారి రాజా రఘువీర, మార్కెటింగ్ శాఖ ఏడీఎం నారాయణమూర్తి, మున్సిపాల్ కార్పొరేషన్, ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటరమణ కాలనీలోని అమీన్ అబ్బాస్ నగర్ రైతుబజారులో తనిఖీలు చేపట్టారు. రాఘవయ్య అనే వ్యాపారి రసాయనాలతో మగ్గించిన మామిడి పండ్లను పరిశీలించారు. ఆరు కేజీల మామిడి పండ్లను, పుష్పలత నుంచి 2 కేజీల ద్రాక్షను స్వాధీనం చేసుకున్నారు. ఒక వ్యాపారి తన దుకాణంలో ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తుండగా.. గుర్తించి అతని లైసెన్సును రద్దు చేశారు. ప్రతిరోజు అంగళ్లు, హోటళ్లు, పాల కొనుగోలు కేంద్రాలపై దాడులు చేస్తామన్నారు.

లబ్ధిదారులకు న్యాయం చేయాలి

కర్నూలు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేస్తున్న పథకాల ద్వారా బీసీ కార్పొరేసన్ ద్వారా బీసీలకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు విజయవాడలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేంపెంట రాంబాబు కలిసి వినతి పత్రం అందజేశారు. బీసీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే.. బ్యాంకర్లు, స్థానిక అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టీడీపీ నాయకులు కుమ్మరి రామకృష్ణ, ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శివన్న, బెస్త సాధికార కమిటి జిల్లా అధ్యక్షులు పీజీ వెంకటేశ్, లక్ష్మీనారాయణ యాదవ్, అల్లాల తిరుమల్,రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థలో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి

కర్నూలు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. గురువారం పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటనలు చేసినా, ఆ ప్రకటనలు ఏ మాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్లు చేస్తూ నగరంలో వివిధ సంస్థలకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థలో అడ్మిషన్లు పూర్తయ్యాయనీ, బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే అక్రమ అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కుమార్, నగర అధ్యక్షులు దామోదర్, హుశేన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ పరీక్షకు గడువు ఇవ్వాలి

కర్నూలు కలెక్టరేట్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ పరీక్షకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 90 రోజులు గడువు ఇవ్వాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం జాయింట్ కలెక్టర్ నవ్యకి వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షను ఆన్‌లైన్ ద్వారా నెల రోజుల వరకు నిర్వహిస్తుండడం వల్ల చాలా ఏళ్ల నుంచి డీఎస్సీ పరీక్ష కోసం సిద్ధమవుతున్న వారికి నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి డీఎస్సీ పరీక్షను జిల్లా యూనిట్‌గా జిల్లా మొత్తం ఒకే రోజు ఒకే పేపర్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు శివ, శ్రీకాంత్, శివాజీ పాల్గొన్నారు.

వన్ ఆంధ్ర మెడికల్ ఎన్‌సీసీ క్యాంపు ప్రారంభం

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక సిస్టర్ స్టాన్సిలాస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 23 నుంచి మే 2వ తేదీ వరకు కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు క్యాంపు కమాండెంట్ మేజర్ చైతన్యరెడ్డి తెలిపారు. గురువారం జరిగిన ఓపెనింగ్ అడ్రెస్‌లో మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు ఈ పది రోజుల్లో డ్రిల్, మ్యాప్ రీడింగ్, వేపన్ ట్రైనింగ్, సోషల్ అవేర్‌నెస్ ఉంటాయని తెలిపారు. ఈ క్యాంపులో 600 మంది క్యాడేట్లు, ఏఎన్‌వోలు 9మంది, పీఐ స్టాఫ్, సివిల్ షాపులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో క్యాంప్ అడ్జటెంట్ దాసరి సుధీర్, ఎన్‌సీసీ ఆఫీసర్లు విజయకుమార్, వెంకటేశ్వర్లు, అనిల్, ప్రతాప్, రవికుమార్, రఘు, పాపారాయుడు, శిరీష, క్యాంపు సూపరింటెండెంట్ పవన్ కుమార్, హైమావతి, సాగర్, వంశీలు పాల్గొన్నారు.

ఎర్రదొడ్డి చెరువును నీటితో నింపాలి: సీపీఎం

కోడుమూరు రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రదొడ్డి చెరువుకు వెంటనే నీటిని విడుదల చేసి నింపాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నాయకులు గఫూర్ మియా, మద్దిలేటి, వెంకటస్వామి పరిశీలించారు. వారు మాట్లాడుతూ సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో చుక్కనీరు లేక ఎండిపోయిందని తెలిపారు. ఎల్లెల్సీ నీటితో చెరువును నింపాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

కోడుమూరు రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంతో భూమి విషతుల్యం కాకుండా కాపాడుకోవచ్చని వికాస సమితి అఖిల భారత్ సంయోజక్ శ్రీగురు రాజు తెలిపారు. మండలంలోని వర్కూరు సిద్ధేశ్వరస్వామి ఆలయం వద్ద గోపూజ, భూసుపోషణ పూజలు చేశారు. ముందుగా భక్తిశ్రద్ధలతో గోపూజ నిర్వహించారు. అనంతరం పుట్టమన్ను రాశిగా ఉంచి వేదమంత్రాలు పఠించారు. అనంతరం పుట్టమన్ను రైతులకు పంచిపెట్టారు. విషపూరితమైన భూమిని ప్రకృతి వ్యవసాయం ద్వారానే బాగు చేసుకోగలమని వివరించారు. కార్యక్రమంలో ప్రాంత సంయోజక్ తిరుపతయ్య, సహసంయోజక్ రెడ్డినాయుడు, విభాగ నాయకులు రఘువీర్, డమాం సురేష్, సోమప్ప, ప్రకృతి వ్యవసాయ రైతులు శ్రీరాములు, జనార్దన్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

లద్దగిరి కార్యదర్శికి అవార్డు

కోడుమూరు రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా లద్దగిరి గ్రామ పంచాయితీ కార్యదర్శి భూపన వెంకటేశ్వర్లు అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ రంజిత్‌బాష చేతులమీదుగా ప్రశంసాపత్రం, మెమెంటో అందుకున్నారు. గ్రామంలో పరిశుభ్రత చర్యలు, పరిపాలనాంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం వంటి సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు పంచాయితీ కార్యదర్శి తెలిపారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.


కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న పంచాయతీ కార్యదర్శి

రైల్వేకోచ్‌లో స్థానికులకు అధిక ప్రాధాన్యత కల్పించండి

కర్నూలు రూరల్ ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పంచలింగాల సమీపంలో రైల్వేశాఖ నిర్మిస్తున్న వర్క్‌షాప్‌లో స్థానికులకు అధిక ప్రాదాన్యత కల్పించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గురువారం కర్నూలు పర్యటనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను ఎంపీ కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ రైల్వేజనరల్ మేనేజర్ దృష్టికి కర్నూలు జిల్లావ్యాప్తంగా రైల్వేలో నెలకొన్న పలుసమస్యలను తీసుకొచ్చారు. రైల్వేకోచ్ ప్యాక్టరీని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్ నుంచి డోన్ వరకు నిర్మిస్తున్న డబ్లింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు కర్నూలు నుంచి వైజాగ్‌కు ప్రత్యేక రైలును ఏర్పాటు చేయాలని జీఎం అరుణ్‌కుమార్ జైన్‌ను కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

క్రీడల్లో క్రమశిక్షణ అవసరం

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని చిన్నపిల్లల స్పెషలిస్టు డాక్టర్ ప్రియదర్శిని అన్నారు. గురువారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్కేటింగ్ రింక్‌లో ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా స్కేటింగ్ సీఈవో సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అబుబకార్, జిల్లా స్కేటింగ్ సంఘం సంయుక్త కార్యదర్శి పునీతా చౌదరి, స్రవంతి, కోచ్‌లు ఇర్ఫాన్, జయవర్దన్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఉషూ కరాటే పోటీలు ప్రారంభం

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో ఉషూ సంఘం కార్యదర్శి టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఉషూ కరాటే పోటీలను గురువారం సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ బి.శంకర్‌శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే శక్తి కేవలం ఒక క్రీడా రంగానికి మాత్రమే ఉందన్నారు. ఉషూ కరాటే పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

తారుమారు



మండలంలోని జొన్నగిరి, మదనంతపురం గ్రామాల మధ్య పత్తికొండ-గుత్తి ప్రధాన రహదారిలో గుంతలను అధికారులు పూడ్చివేశారు. మలుపు వద్ద గుంతలు ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్న ఫిర్యాదుల మేరకు ప్యాచ్ వర్క్ చేశారు. అయితే నాణ్యత లేకపోవడంతో వారాకే మళ్లీ గుంత పడింది. ఈ విషయమై పత్తికొండ ఆర్అండ్‌బీ డీఈ శివరుద్ర మాట్లాడుతూ గుంతను పరిశీలిస్తామని, నాణ్యత లేకుంటే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని మళ్లీ పూడ్చివేయిస్తామన్నారు. - తుగ్గలి

చెత్త పాలన



పారిశుధ్య పనులపై ఉపన్యాసాలు ఇచ్చే పురపాలక అధికారులకు రోడ్డుపై చెత్తదిబ్బ దర్శనం ఇస్తున్నా కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండ్ ఫ్లైఓవర్ పక్కనే మంత్రాలయం, మార్కెట్ యార్డ్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా చెత్తను పడేశారు. దుర్వాసనతో పాదాచారులు, వాహనదారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోంది. పురపాలక అధికారులు మొద్దు నిద్ర వీడి చెత్తను తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. - ఆదోని అగ్రికల్చర్

కార్మికుల సేవలు మరువలేనివి



కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీవో విశ్వమోహన్

తుగ్గలి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా చెన్నంపల్లి, ఎర్రగుడి, ఉప్పర్లపల్లి, రాతన పంచాయతీలకు చెందిన కార్మికులు బాలప్ప, చిన్న రంగన్న, రామాంజనేయులు, రంగస్వామిని సన్మానించి, బహుమతులు అందజేశారు. పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని, ఇళ్లలోని చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా చెత్తబుట్టలో వేసి కార్మికులకు అందజేస్తే, సంపద కేంద్రాలకు తరలించి రైతులకు ఎరువుగా మార్చి అందిస్తార న్నారు. జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం, కార్యదర్శి కార్యదర్శి శివ, సిబ్బంది శేఖర్, చెన్నప్ప, వినోద్ ఉన్నారు.

టీడీపీలోకి వైసీపీ మద్దతుదారులు

వెల్దుర్తి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్. బోయినపల్లి గ్రామానికి చెందిన వైసీపీ మద్దతుదారులు పది కుటుంబాలు గురువారం టీడీపీలో చేరారు. పార్టీ నాయకుడు కాంతారెడ్డి వారికి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.



పార్టీలో చేరిన వైసీపీ కుటుంబాలు

మసాల ఈరన్న సేవలు చిరస్మరణీయం



నివాళి అర్పిస్తున్న కుటుంబ సభ్యులు, నాయకులు

ఆలూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే మసాల ఈరన్న సేవలు చిరస్మరణీయమని ఏబీసీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు నగరడోణ క్రిష్టప్ప, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసప్ప, కొమ్ము రామాంజినేయులు అన్నారు. గురువారం ఆలూరులో మసాల ఈరన్న 11వ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. నిస్వార్థ రాజకీయాలకు మసాలా ఈరన్న ఓ ఉదాహరణ అన్నారు. కార్యక్రమంలో కుమారులు పెనుగొండ జూనియర్ సివిల్ న్యాయాధికారి మసాల బుజ్జప్ప, వ్యాపారవేత్త రవి ప్రతాప్, న్యాయవాది వన్నప్ప, నాయకులు తిమ్మయ్య, ముద్దు రంగ, మసాలా జగన్, గుల్యం రామాంజినేయులు, బి రాజు, పెయింట్ గోవింద్, తాపి రామాంజినేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మన్న పాల్గొన్నారు.

పార్కు కేటాయించిన పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు



మాట్లాడుతున్న చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు

చిప్పగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): చిప్పగిరికి మినీ పార్కును మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా విజయవాడలో గురువారం జరిగిన సమావేశంలో సర్పంచ్ పాల్గొన్నారు. జిల్లా నుంచి పదిమంది సర్పంచులకు అవకాశం రాగా వారిలో దాసరి గోవిందరాజులు ఉన్నారు.

చిప్పగిరిలో 59 శాతం ఉత్తీర్ణత

చిప్పగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో 283 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 167 విద్యార్థులు పాసయ్యారు, 59 శాతం ఉత్తీర్ణత నమోదైంది.



మంజునాథ్ చౌదరి(570), షేక్షావలి(539), చరణ్య (519)

బెల్డోనాకు చెందిన కోనంకి మంజునాథ్ చౌదరి 570, చిప్పగిరి ఫాతిమా స్కూల్ విద్యార్థి షేక్షావలి 457, కస్తూర్బా జి.చరణ్య 519 మార్కులతో ఉత్తీర్ణులైనట్లు విద్యాశాఖ అధికారులు సావిత్రిమ్మ, శ్రీనివాస్ రెడ్డి, కస్తూర్బా ఎస్‌వో సౌజన్య, హెచ్ ఎం లతీఫ్, భీమ లింగప్ప, ఫారుక్, ఏకాంబరం, మౌలాలి తెలిపారు.

ఉగ్రదాడికి నిరసనగా బంద్‌కు సహకరించండి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ శుక్రవారం తలపెట్టిన బంద్‌కు సహకరించాలని కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్, గుమస్తా సంఘం, వీహెచ్‌పీ నాయకులు కోరారు. గురువారం సహాయ కార్యదర్శి శాంత కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన సహాయ కార్యదర్శి శాంత కుమార్ స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేస్తున్నట్లు అందరూ లేఖలు ఇచ్చా రని, నేడు మార్కెట్ యార్డ్ లో పంట ఉత్పత్తుల విక్రయాలు జరగవని తెలిపారు. నాయకులు పొందే లక్ష్మణ్ పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి కులాన్ని తీసుకురాకండి

- వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కురువ శశికళ



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కురువ శశికళ

ఆలూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లోకి కులాన్ని తీసుకురావద్దని, దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని కురువ కార్పొరేషన్ చైర్మెన్ మాన్వి దేవేంద్రప్పకు వైసీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు కురువ శశికళ కృష్ణమోహన్ సవాల్ విసిరారు. గురువారం ఆలూరు అర్అండ్‌బీ అతిథిగా గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అరికెరకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్న హత్య అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షి బాధితులకు అండగా ఉన్నారన్నారు. కురువ కార్పొరేషన్ చైర్మెన్ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తాను బాధిత కుటుంబానికి కుట్టు మిషన్‌తో పాటు రూ.10వేలు ఆర్థిక సాయం చేశానన్నారు. కుటుంబానికి రూపాయి అయినా సహాయం చేశారా అని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బాధిత కుటుంబా నికి రూ.5లక్షలు ఆర్థిక సాయం చేశారన్నారు. చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని, తాను డిప్యూటీ మేయర్ స్థానం నుంచి వచ్చానని, పార్టీ అధినేత జగన్ సహకారంతో ఏపీ రాజకీయాల్లో కొనసాగుతామన్నారు. నాయకులు కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలి

- డీఎల్‌పీవో నూర్జహాన్



మాట్లాడుతున్న డీఎల్‌పీవో నూర్జహాన్

ఆదోని రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు బాధ్యతతో పనిచేసి ప్రజల మెప్పు పొందాలని డీఎల్‌పీవో నూర్జహాన్ సూచించారు. గురువారం మండిగిరి పంచాయతీలో పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. డీఎల్‌పీవో మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1993 ఏప్రిల్ 26న పంచాయతీ రాజ్ దినం ఏర్పడిందన్నారు. పంచాయతీ రాజ్ ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేసే భాగ్యం లభించిందన్నారు. కార్యదర్శి చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌ను అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

తుగ్గలి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామే మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే కే.శ్రీదేవి డిమాండ్ చేశారు. గురువారం రాంపురం గ్రామంలో వైసీపీ కార్యకర్త వెంకటేశ్ ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు పెట్రోల్, డీజిల్ ధరలు, కరెంటు బిల్లులు తగ్గిస్తామని చెప్పి పెంచుతున్నారే తప్ప, తగ్గడం లేదని ఆరోపించారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నా యని ప్రతి ఒక్కటి పెంచుతున్నారే తప్ప మేలు చేయడం లేదన్నారు. శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ సలహాదారుడు హనుమంతు, రామచంద్రా రెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవింద్, సర్పంచ్ కమల్, హుశేన్, రఘు ఉన్నారు.

జాతీయ డాడ్జ్‌బాల్ పోటీలకు ఏపీ జట్టు



పోటీలకు బయలుదేరుతున్న రాష్ట్ర డాడ్జ్‌బాల్ జట్టు

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఈనెల 26 నుంచి కర్ణాటక రాష్ట్రం ఉడిపిలో నిర్వహించనున్న జాతీయ డాడ్జ్‌బాల్ పోటీలకు ఏపీ పురుషుల జట్టు గురువారం బయలుదే రినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కంబిరెడ్డి కార్యదర్శి సాబీర్ అహ్మద్ తెలిపారు. జాతీయ పోటీలకు శిక్షణ ఇచ్చామని, ఆదోని నుంచి జట్టు బయలుదేరిం దన్నారు. క్రీడా దుస్తులను ఆసాన్‌బేగ్ అందజేశారు. పీఈటీలు రామన్న, నర్సింహరాజు, సత్యనారాయణ, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

సబ్ జైలును పరిశీలించిన న్యాయాధికారి

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి సీనియర్ సివిల్ న్యాయాధికారి యజ్ఞ నారాయణ, డాక్టర్ శ్రీ విష్ణు గురువారం పరిశీలించారు. ఖైదీల వివరాలు భోజన సదుపాయాలను పరిశీలించి, ఉచిత న్యాయ సేవలను వివరించారు. జైల్ విజిట్ న్యాయవాది ఆనంద్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి

రహదారి ఆక్రమణపై ఫిర్యాదు

దేవనకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లచెలిమల ప్రధాన రహదారి ఆక్రమణలతో కుచించుకుపోయింది. గ్రామంలోని బోడ్రాయి వద్ద ఎదురెదుగా వున్న ఇద్దరు వ్యక్తులు ప్రధాన రహదారిపై అడ్డంగా మొద్దులు వేయడంతో స్థానికులు ఎంపీడీవో సూర్యనారాయణ, సీఐ వంశీనాథ్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు గ్రామానికి చేరుకోని రోడ్డుకు అడ్డంగా వేసిన మొద్దులను తీసివేయించి రహదారులను ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఇరువురిని హెచ్చరించారు.



నిలిచిన వాహనాల రాకపోకలు

పెద్దహుల్తిలో ఉరుసు

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దహుల్తి గ్రామంలో మక్తుంవలి ఉరుసు ఉత్సవాలు గురువారం నిర్వహించారు. గ్రామంలోని దర్గాలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్ పూజలు చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు.

ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్



ఆదోని టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్ము కశ్మీర్‌లో టూరిస్టులపై దాడి చేసిన ఉగ్రవాదులను శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ డిమాండ్ చేశారు. గురువారం కార్యాలయంలో మాట్లాడుతూ కశ్మీర్ ప్రశాంతంగా ఉండకూడదన్న లక్ష్యంతోనే ఉగ్రవాదులు పర్యాటకులపై దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం క్షమించరాదని అన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉగ్రవాదుల దాడులకు నిరసనగా నేడు బంద్

ఆదోని టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడులకు నిరసనగా శుక్రవారం ఆదోని పట్టణ బంద్ పాటించాలని వీహెచ్‌పీ అధ్యక్షుడు బసవన్న గౌడ్, విట్టా రమేష్ పిలుపు ఇచ్చారు. గురువారం కార్యాలయంలో మాట్లాడుతూ, సెక్యులరిజం గురించి మాట్లాడే పార్టీలు కొన్ని హిందువులపై జరిగిన దాడులపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. టూరిస్టులపై కాల్పులు జరిపిన దుండగులపై కఠిన చర్యలు తీసుకొని, మళ్లీ దాడులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. భీమి రెడ్డి, మరియాని చెన్న బసప్ప, కాలురామ్, మనోహరయ్య, దేవేంద్ర, నాగరాజ్, కొంగే పాంపాపతి, చిత్తారి వెంకటేష్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ సభలను జయప్రదం చేయండి

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మే 15 నుంచి తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు శ్రీరాములుగౌడ్, ఉపాధ్యక్షుడు హనుమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం సీఆర్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదన్నారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడులను ఖండిస్తున్నామని, ఆర్మీలో ఖాళీగా ఉన్న 1.80 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వినోద్, నాగేష్, పెద్దయ్య, రవి, కాశీ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించం

ఆదోని రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించమని ఇస్వీ ఎస్ఐ డాక్టర్ నాయక్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐని గురువారం కపటి టీడీపీ నాయకులు బాలస్వామి, జీవన్న, శివప్ప, బైచిగేరి మీసాల జయన్న సన్మానించారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని, అల్లర్లకు పాల్పడేవారిని వదలమని హెచ్చరించారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా మల్లికార్జున

ఆదోని రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా సంతేకుడ్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

ఎంపీడీవో, ఈవోఆర్డీకి ప్రశంస

వెల్దుర్తి: మండలాభివృద్ధిలో ప్రతిభ కనబరచిన ఎంపీడీవో సుహాసినమ్మ, ఈవోఆర్డీ రవికిశోర్‌కు కలెక్టర్ రంజిత్ బాషా ప్రశంసా పత్రాలు అందజేశారు.

పెరవలి పంచాయతీ..

మద్దికెర, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరవలి ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. గురువారం కలెక్టర్ రంజిత్ బాషా పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌కు ప్రశంసా పత్రం అందజేశారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

జయప్రదం చేయండి

ఆలూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో మే 15 నుంచి 18 వరకు నిర్వహిచనున్న యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, ఉపాధ్యక్షుడు రమేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద గోడ పత్రికలు విడుదల చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలు నియంతృత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నామన్నారు. రామాంజినేయులు వినోద్, రాజు, నవీన్, శేఖర్, రామాంజినేయులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్య నారాయణ

దేవనకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగులు గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ఎంపీడీవో సూర్య నారాయణ సూచించారు. గురువారం మండలంలోని అలారుదిన్నె సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, పన్నులు సక్రమంగా వసూలు చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించి తడి, పోడి చెత్తతో సంపద సృష్టించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సోమశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మాట్లాడుతున్న సర్పంచ్ సుహాసిని

మద్దికెర, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచులు బండారు సుహాసిని సూచించారు. గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. అలాగే అగ్రహారం సర్పంచ్ బురుజుల విజయుడు, పెరవలిలో గ్రామంలో సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహక రించాలని, చెత్తాచెదారాన్ని రోడ్డుపై వేయకుండా చెత్తబుట్టలో వేసి, పారిశుధ్య కార్మికులకు అప్పగించాల న్నారు. గ్రామంలో నీటి సమస్య తలెత్త కుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మురళిధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాజన్నయాదవ్, పంచాయతీ సభ్యులు కవిరెడ్డి కృష్ణ, ఎస్.లక్ష్మినారాయణ, ఇన్‌చార్జి కార్యదర్శి విజయుడు ఉన్నారు.

మృతులకు నివాళి

ఆలూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన వారికి గురువారం రాత్రి ఆలూరులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. సాయిబాబా, బెలుగుండు అంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రంజిత్, నాగరాజు మాట్లాడుతూ పర్యాటకులపై తీవ్రవాదుల దాడి దురాహంకార చర్యగా ఖండిస్తున్నాయన్నారు. పునరావృతం కాకుండా ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యులు గౌడ్, సిద్దలింగయ్య స్వామి, లోకన్న గౌడ్ పాల్గొన్నారు.

వెల్దుర్తి: జమ్మూ కశ్మీర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ హిందూ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి పాతబస్టాండ్ తెలుగుతల్లి కూడలి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

మద్దికెర: కశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడుల కాల్పుల్లో మృతులకు గురువారం రాత్రి మద్దికెరలో వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.



ఆలూరులో నిరసన తెలుపుతున్న ఆలయ కమిటీ సభ్యులు



వెల్దుర్తి పాత బస్టాండ్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు, ప్రజలు

ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

కోసిగి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఏడాది నిర్వహించే ఆర్డీటీ సెట్‌కు పదో తరగతిలో 500మార్కులు పైగా సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీటీ ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృష్ణయ్య తెలిపారు. గురువారం కోసిగిలో ఆయన విలేకరులతో మా ట్లాడారు. కోసిగి, కౌతాళం, మంత్రాలయం మండలాల్లోని ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థులు, ఆర్డీటీ స్పాన్సర్ మెంబర్లు కలిగిన వారు ప్రైవేటు స్కూల్‌లో చదివిన వారికి కూడా దరఖాస్తు చేసుకునే అర్హత ఉంటుందన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 25 నుంచి 30వరకు కోసిగి రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న ఆర్డీటీ కార్యాలయంలో ఆధార్, కులధ్రువీకరణ పత్రం, ఆన్‌లైన్ పాస్ అయిన మార్కుల మెమో, హాల్‌టికెట్, రేషన్‌కార్డు తీసుకొని దరఖాస్తు చేయాలన్నారు. వివరాలకు 96187 96111, 9963227703ను సంప్రదించాలన్నారు.

శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలి


ఏఎస్ఐ కిష్టప్పకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో హిందూ రుద్ర శ్మశాన వాటిక స్థలం కబ్జా కాకుండా కాపాడాలని పోలీస్‌స్టేషన్‌లో హిందూ రుద్ర శ్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు నారాయణ, బతకన్న, గణేష్, దయాసాగర్ గురువారం ఫిర్యాదు చేశారు. పట్టణంలో వెంకటాపురం కాలనీకి చెందిన గోవర్ధన్ రెడ్డి వ్యక్తిపై కబ్జాకు యత్నిస్తున్నాడని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో మిఠాయి రవి, లోకేష్ యాదవ్, బీరప్ప, యాపిలయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండలాధ్యక్షుడు గోవిందు, కార్యదర్శి రాముడుతో కలిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు పూర్తి స్థాయిలో నష్టం చేసే విధంగా నాలుగు లేబర్ చట్టాలను అమలు చేయడానికి సన్నదమవుతుందని అన్నారు. ఈ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి 2025 ఏప్రిల్ నుండి అమలు చేయాలని సూచనలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, కేసన్న, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి


ఎంపీడీఓకు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కౌతాళం, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మేజర్ పంచాయతీ అయిన కౌతాళంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి ఈరన్న డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జనార్దన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్యకు తాగునీటి సమస్యను పరిష్కరిం చాలంటూ గ్రామస్థులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈరన్న మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం నిర్మించిన ట్యాంకు ఇప్పటి జనాభాకు సరిపోవడం లేదన్నారు. నీటికి సరఫరా చేసేందుకు ఒకటే మోటారు ఉందని, మరో మోటారును ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీటి తీరుతుందన్నారు. అధికారులు కూడా కౌతాళంలో అదనంగా రెండు ట్యాంకులను నిర్మించి రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మల్లయ్య, జనసేన నాయకులు రామాంజనేయులు, సీపీఎం నాయకులు వెంకటేష్, వలి, తాయప్ప ఉన్నారు.

భక్తురాలికి గాయాలు

మంత్రాలయం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చిన భక్తురాలి కాలిపై కర్ణాటక బస్సు ఎక్కడంతో ఆమె కాలికి తీవ్ర గాయమైంది. ఈసంఘటన గురువారం సాయంత్రం జరిగింది. బెంగుళూరు వెళ్లేందుకు కుటుంబంతో సహా రాయచూరు బస్సు ఎక్కడానికి ప్రయత్నిస్తుం డగా.. తోపులాటలో బస్సు కదలడంతో భక్తురాలి కాలిపై వెనుక చక్రం ఎక్కింది. దీంతో ఆమె కాలికి గాయం కాగా హుటాహుటిన ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు.

కేవీపీఎస్ కమిటీ ఎన్నిక


మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

పెద్దకడుబూరు , ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): కేవీపీఎస్ నూతన కమిటీని గౌరవాధ్యక్షుడు మంచోది రామన్న ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొగ్గుల అనిల్, కార్యదర్శిగా తలారి రాజు, కోశాధి కారిగా యేసురాజుతో పాటు ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, మాల నరసింహులుతో పాటు 30మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ కుల, వివక్షతకు వ్యతిరేకంగా పోరాటా లు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆంథోని, పరమానందం, రవి, సుధాకర్, బాబు, దినాకర్, ఆనందరాజు, లాజర్ పాల్గొన్నారు.

రాఘవేంద్రస్వామి నిజ బృందావన దర్శనం

మంత్రాలయం, ఏప్రిల్ 24 ఆంధ్రజ్యోతి: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో జరిగే నిత్యపూజలకు విరామం కల్పించారు. గురువారం ఏకాదశి సందర్భంగా బృందావనానికి నిత్యం జరిగే అభిషేకాలు, అలంకరణ, నిత్య అన్న దానం, రథోత్సవాలు ఊరేగింపు, టెంకాయకొట్టడం, పరిమళ ప్రసాదం బంద్ చేశారు. దీంతో మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు కేవలం బృందావనానికి నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం నిర్వహించి, మహ మంగళహారతులు ఇచ్చారు. అలంకరణ లేని రాఘవేంద్రస్వామి నిజ బృందావనంను భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతి, అర్చకులు, శ్రీమఠం ఉద్యోగులు ఉపవాసంను పాటించారు.

పైసా వసూల్..

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంప్ వెండర్ల దోపిడీ
- నాన్ జ్యుడిషియల్, ఈ-స్టాంపులపై అదనంగా రూ.100-200 వసూలు
- వేలాది రూపాయలు అక్రమార్జన
- చోద్యం చూస్తున్న సబ్ రిజిస్ట్రార్


కోసిగి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉన్న లబ్ధిదారులు


సబ్ రిజిస్ట్రార్ బజారికి స్టాంపు వెండర్ మంజునాథ్‌పై ఫిర్యాదు చేస్తున్న రైతు నాగేంద్ర

కోసిగి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నిత్యం 50 నుంచి 100 కు పైగా రిజిస్ట్రేషన్లు జరిగే కోసిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంపు వెండర్లు పైసా వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లాలోనే కోసిగి సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆదాయంలో నెంబర్ వన్‌గా ఉంది. అయితే.. కోసిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో నాన్ జ్యుడిషియల్ స్టాంపు వెండర్లు ముగ్గురు ఉన్నారు. వీరు ఎంత అడిగితే అంత రైతులు డబ్బులు సమర్పించుకోవాల్సిందే. రూ.100 నాన్ జ్యుడిషియల్ స్టాంపు కోసం అదనంగా రూ.100 నుంచి రూ.300ల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న కొంత మంది ఈ-స్టాంపులపై రూ.100 నుంచి రూ.200ల వరకు ప్రతి స్టాంపుపై అదనంగా వసూలు చేస్తున్నారనీ రైతులు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన పలువురు చెబుతున్నారు. కోసిగిలో సీనియర్ డాక్యుమెంటు రైటర్ వద్ద కౌతాళం మండలానికి చెందిన ఓ మహిళ పని చేస్తోంది. మొత్తం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆమె పెత్తనం చలాయిస్తుంది. ఇప్పటికైనా జిల్లా సబ్ రిజిస్ట్రార్, కోసిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తనిఖీ చేసి స్థానిక నాన్ జ్యుడిషియల్ స్టాంపు వెండర్లు, ఈ స్టాంప్ వెండర్ల లైసెన్సులను రద్దు చేసి కొత్తవారికి ఇవ్వాలని పలువురు ప్రజలు, రైతులు కోరుతున్నారు.

ఫిర్యాదు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

కోసిగి సబ్ రిజిస్ట్రర్ పరిధిలో నాన్‌జ్యుడిషియల్ స్టాంప్ వెండర్లు, ఈస్టాంపు వెండర్లు ఎవరైనా అధికంగా డబ్బులు వసూలు చేస్తే తనకు ఫిర్యాదు చేస్తే వారి లైసెన్సులు రద్దు చేస్తాం. రూ.100 స్టాంప్ అదనంగా వసూలు చేయరాదు. అధికంగా డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాం. తీసుకుని వారి లైసెన్సులు రద్దు చేస్తాం.

బజారి, సబ్ రిజిస్ట్రార్, కోసిగి

అధికారులు చర్యలు తీసుకోవాలి



కోసిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో రిజిస్ట్రేషన్ పత్రాల కోసం వెళితే.. రూ.100 దానికి రూ.200 అధికంగా తీసుకున్నారు. రూ.100లే కదా అని ప్రశ్నిస్తే.. ఇష్టం ఉంటే తీసుకో.. లేకుంటే వెళ్లిపో అని బెదిరిస్తున్నారు. మేము రోజంతా కష్టపడితే గానీ రూ.300 కూలీ రావడం లేదు. ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

- గుర్రాల పెద్దమారెన్న, గౌడుగల్లు గ్రామం, కోసిగి

రూ.100 స్టాంప్ రూ.250 తీసుకున్నారు



రూ.100 నాన్ జ్యూడీషియల్ స్టాంపు కోసం కౌతాళంలోని స్టాంప్ వెండర్ సి.మంజునాథ్ వద్దకు వెళితే.. రూ.100 స్టాంప్ రూ.250 తీసుకున్నాడు. ఎందుకు ఎక్కువ తీసుకుంటున్నారని ప్రశ్నిస్తే.. మాకు ఖర్చులు ఉంటాయి.. పైవారికి కూడా ఇవ్వాలని తెలిపారు. ఇలాంటి వారిని తొలగించాలి.

- నాగేంద్ర, రైతు, తిప్పలదొడ్డి, కౌతాళం మండలం,

అలరించిన అంబేడ్కర్ నాటక ప్రదర్శన


ఎమ్మిగనూరు మున్సిపల్ ఓపన్ థియోటర్‌ల్ అంబేడ్కర్ నాటిక ప్రదర్శన జరుగుతున్న దృశ్యం

ఎమ్మిగనూరు,ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): భారతరాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవితచరిత్ర నాటిక ప్రదర్శన అలరించింది. కేవీపీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరానికి చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీకి చెందిన రంగస్థల నటులతో గురువారం పట్టణంలోని మున్సిపల్ ఓపెన్ థియేటర్‌లో ప్రదర్శించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి ఏఐసీసీ రాష్ట కార్యదర్శి, టీడీపీ నాయకులు మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, సీపీఎం నాయకులు రామాంజనేయులు, గోవిందు, టీడీపీ నాయకులు కదిరికోట ఆదెన్న, ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆనంద్ చైతన్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం, బీసీ సంఘం నాయకులు గణేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళిఅర్పించారు. వారు మాట్లాడుతూ రంగస్థల నటులచేత అంబేడ్కర్ జీవిత చరిత్రను నాటిక రూపంలో ప్రదర్శించటం అభినందనీయమన్నారు. నాటికను తిలకించేందుకు పట్టణవాసులే కాక చుట్టు ముట్టు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

భద్రతా వైఫల్యంతోనే దాడి

- ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నివాళి


కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు,ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో భద్రతావైఫల్యంతోనే జనాలపై ఉగ్రవాదుల దాడికి తెగబడ్డారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు ఇన్‌చార్జి కాశీం వలి అన్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు మృతులకు కొవ్వొత్తులతో ర్యాలీ చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ముమ్మాటికి భద్రతా వైఫల్యమేనని, దీనికి బాధ్యత వహించి వెంటనే ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బతకన్న, తాయప్ప, గడ్డం ఊసేని, నరసప్ప, హనీఫ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

● **వైసీపీ ఆధ్వర్యంలో:** పహల్గామ్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో గురువారం మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌నుంచి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. వీరశైవలింగాయత్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రుద్ర గౌడ్ మాట్లాడుతూ కశ్మీర్‌లో అమాయక పర్యటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడటం దారుణమన్నారు. నాయకులు కామర్తి నాగేశప్ప, కాశీం బేగ్, బజారి, కిబ్రీయా, కొటకొండ నరసింహులు, శ్రీనివాస రెడ్డి, చాంద్‌లు పాల్గొన్నారు.

ఎండలు బాబోయ్..!


11 గంటలకే నిర్మానుష్యంగా రహదారి

గోనెగండ్ల, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ వేసవిలో చైత్రమాసంలో ఎండలు మెండుగా ఉంటే ఇక వైశాఖ మాసంలో చెప్పనవసరం లేదు. మరో రెండు రోజుల్లో వైశాఖ మాసం రానుంది. ఎండలు మరింత తమ ప్రతాపాన్ని చూపుతాయి. మధ్యాహ్నం 11 గంటలు దాటితే జనం ఆరుబయటకు రావడం మానేశారు. గురువారం గోనెగండ్లలో ఎండ తీవ్రత 40డిగ్రీలు దాటింది. దీంతో ప్రధాన వీధులన్నీ నిర్మానుష్యంగా మారాయి.

పంచాయతీ ఉద్యోగులతోనే గ్రామీణాభివృద్ధి


గోనెగండ్లలో మాట్లాడుతున్న ఎంపీడీవో మణిమంజరి


కోసిగి పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న అధికారులు, నాయకులు

గోనెగండ్ల, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఉద్యోగులతోనే గ్రామీణాభివృద్ధి అని ఎంపీడీవో మణిమజరి, ఈవోఆర్‌డీ అనంతశయన అన్నారు. గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2010 ఏప్రిల్ 24న అప్పటి పీఎం మన్మోహన్‌సింగ్ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంను ప్రారంభిచారని తెలిపారు. పంచాయతీ కార్యద ర్శులకు శాలువాలతో సన్మానించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మలాంగ్ , సుభాన్, అనిల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గోనెగండ్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి సతీష్‌కు ఉత్తమ కార్యదర్శి సేవా అవార్డును కలెక్టర్ రంజిత్ బాషా అందజేశారు.

నందవరం: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ నంద వరం మండలం పూలచింత గ్రామ పంచాయతీ సర్పంచ్ బండేగురు అక్కా. మాంబదేవి, బండేగురుస్వామికి ఉత్తమ సర్పంచ్ అవార్డులు అందజేశారు.

కోసిగి: కలెక్టర్ రంజిత్‌బాషాతో ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా తిరుమలేశ్వరరెడ్డి అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అవార్డు గ్రహీతకు మేజర్ సర్పంచ్ అయ్యమ్మ, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఈవో ఆర్‌డీ హరూన్‌రషీద్, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు మాణిక్యరాజు, రాజేష్ అభినందనలు తెలిపారు.

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తున్నాయని పంచాయతీ కార్యదర్శి అనురాధ పేర్కొన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతున్నారు. గ్రామ పంచాయతీలే దేశానికి పట్టుకొమ్మలని అన్నారు. సచివాలయ ఉద్యోగులు, నాయకులు మాణిక్యరాజు, రాజేష్, పందికోన మారెప్ప, ముకేష్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున్న సతీష్, కోసిగి పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి



పంచాయతీ రాజ్ కమిషర్ కృష్ణ తేజతో పూలచింత సర్పంచ్

ఉగ్రదాడిని నిరసిస్తూ బంద్‌కు పిలుపు


మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కామాలే గణేష్

ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారంజరిగిన ఉగ్రవాద దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి,ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం సత్యనారాయణ రెడ్డి, కామాలే గణేష్ మాట్లాడారు. హిందువులపై జరిగిన ఉగ్రవాద దాడులను ఖండిస్తూ పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఓం శాంతి సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఉగ్రదాడి పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగరాజు, యాపిలయ్య, మురళి, బతకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో పాము కలకలం

- బయటికి పరుగులు తీసిన రోగులు


పామును చంపి బయటకు తెస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నాగుపాము కలకలం రేపింది. గురువారం ఉదయం చిన్న పిల్లల వార్డులో 6 అడుగుల ఉన్న నాగుపాము కనిపించడంతో అక్కడే ఉన్న రోగులందరూ ఒక్క సారి భయాందోళనలతో బయటికి పరుగులు తీశారు. అక్కడ ఉన్న రోగుల బంధువులు ఒకరు ఆపామును వెంబడించి పామును బయటకు వచ్చేలా చేసి దానిని చంపేశారు. దీంతో అక్కడ ఉన్న రోగులు, వారి బంధువులు ఊపిరి పీలుచుకున్నారు. ఉదయం సమయంలో కాబట్టి పాము కనపడిందని రాత్రి సమయంలో అయితే చాలా ఇబ్బందికరంగా ఉండేదని రోగులు చెబుతున్నారు. ఆసుపత్రి ఆవరణం చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో విషపురుగులు నిత్యం వస్తున్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైద్యశాఖ అధికారులు స్పందించి ఆస్పత్రి ఆవరణం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

తాగునీటి సమస్య తీర్చేందుకు ప్రణాళికలు

● ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ

మంత్రాలయం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఆదోని డివిజన్‌లో వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పాటు ప్రణాళికలు రూపొందించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ అన్నారు. గురువారం మంత్రాలయం మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలపై పర్యటించారు. అనంతరం మంత్రాలయం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులతో కలిసి టీబీ డ్యాం ద్వారా మే 30వ తేదీలోపు తాగునీటి కోసం తుంగభద్ర నీటిని విడుదల చేయించాలని పీఠాధిపతిని కోరినట్లు తెలిపారు. కర్ణాటక అధికారులు, మంత్రులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారన్నారు. మండలంలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు శ్రీమఠం నుంచి రూ.25 లక్షలు ఇస్తామని పీఠాధిపతి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆదోని మండలంలో సాంబగల్లు గ్రామం, అలసొందిగుత్తి, గోనెగండ్ల మండలంలోని పున్నూరు, ఆస్పరి మండలంలో జోహరాపురం, కారుమంచి, దేవనకొండ మండలంలో మాదవరం గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్య ఉన్నట్లు తెలిపారు. వీటి కోసం ప్రత్యేకంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం, ప్రత్యేక బోర్లు వేయడం వంటివి చేపడుతున్నామన్నారు. సూగూరు నుంచి కల్లుదేవకుంట, చిలకలడోన గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పైపులైన్ నిర్మాన పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వెంకట్రాముడు పాల్గొన్నారు.

మంత్రాలయంలో భక్తుల సందడి


భక్తులతో రద్దీగా ఉన్న శ్రీమఠం

మంత్రాలయం, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో సందడిగా మారింది. గురువారం రాఘవేంద్రస్వామి సజీవ సమాధి పొందిన దినం కావ టంతో దక్షణాది రాష్ట్రాలైన ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహా రాష్ట్ర నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. మహాముఖద్వారం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, నదీతీరం భక్తులతో కోలాహలంగా మారింది. గ్రామదేవత మంచాలమ్మను భక్తులు దర్శించుకున్నారు. ఏకాదశి కావటంతో అన్నదానం, రథాల ఊరేగింపు, పూజలు, టెంకాయకొట్టడం, పరిమళ ప్రసాదం లేకపోవడంతో భక్తులు నిరాశ చెందారు.

శ్రీమఠం భూముల పరిరక్షణకు కృషి

● ఏఏవో మాధవశెట్టి


అధికారులతో మాట్లాడుతున్న ఏఏవో మాధవశెట్టి

మంత్రాలయం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠం భూములను పరిరక్షించేందుకు కృషి చేస్తున్నామని మఠం ఏఏవో మాధవశెట్టి అన్నారు. గురువారం తన కార్యాలయంలో దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, మఠం మేనేజర్ వెంకటేష్ జోషి, శ్రీమఠం ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ అనంతపురాణిక్, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లుతో ప్రత్యేకసమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏఏవో మాట్లాడుతూ రాఘవేంద్రస్వామి మఠం భూములు కొంత మంది ఇనామ్ భూములు విక్రయాలు చేశారని, వాటిపై రికార్డుల ఆధారంగా ముందుకు వెళ్తామని తెలిపారు. మఠానికి చెందిన సర్వే నెంబర్లలో తేడాలు లేకుండా కౌలు తీసుకున్న రైతుల నుంచి అగ్రిమెంటు చేసుకుని కౌలు ద్వారా మఠానికి అదనపు ఆదాయం చేకూరుస్తామన్నారు. అనంతరం భూముల విషయమై దేవాదాయశాఖ అధికారులు, శ్రీమఠం అధికారులతో కలిసి పీఠాధిపతితో చర్చించారు. కార్యక్రమంలో శ్రీమఠం సిబ్బంది నాగరాజు, కృష్ణారావు, దేవాదాయ శాఖ అధికారులు రఘురాం, రాము, సుజ్ఞానేంద్ర పాల్గొన్నారు.